TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
సోమవారం జూలై 1,2024

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం జూలై 1,2024 పేజీలు :8 వెల :రూ 6/-

## మండల, జిల్లా పరిషత్‌లలోనూ ప్రత్యేకాధికారుల పాలన!






## రూ 125 కోట్లు

### టీమ్ఇండియాకు బహుమతి ప్రకటించిన బీసీసీఐ

'అక్షర విజేత తెలంగాణ స్టేట్

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2024ను గెలిచినందుకుగాను టీమ్ఇండియాకు రూ.125 కోట్ల నగదు బహుమతిని ప్రకటించినందుకు నేను సంతోషిస్తున్నాను. టోర్నమెంట్ ఆసాంతం జట్టు అసాధారణమైన ప్రతిభ, సంకల్పం, క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించింది. అద్భుతమైన విజయం సాధించిన ఆటగాళ్లు, కోచ్‌లు, సహాయక సిబ్బందికి అభినందనలు" అని జై షా ఎక్స్‌లో పోస్టు పెట్టాడు. పదిహేడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టీమ్ఇండియా టీ20 ప్రపంచకప్ సాధించడంతో దేశం ఉప్పొంగింది. సంబరాలు మిన్నంటాయి. అసాధారణ ప్రదర్శనతో కప్పు గెలిచిన రోహిత్‌సేనకు ఐసీసీ అందించిన ప్రైజ్‌మనీతో పాటు బీసీసీఐ నుంచి కూడా భారీ నజరానా అందనుంది. మిగతా 2 పేజీలో

# వసతుల్లేని వర్సిటీలు!

### అధ్వానంగా హాస్టళ్లు..పెచ్చులూడుతున్న పైకప్పులు.. తలుపుల్లేని మరుగుదొడ్లు

నాసిరకంగా భోజనం.. ఆందోళనలు చేస్తున్నా చర్యలు శూన్యం
నిధులు పెద్దగా అవసరం లేని పనులూ చేయని అధికారులు
బడ్జెట్‌లో కేటాయింపులే అరకొర..
వాటిలోనూ ఇచ్చేది నామమాత్రమే



ఓయూ ఈ-1 హాస్టల్‌లో పైకప్పు సీలింగ్ ఇలా.. తెలంగాణ వర్సిటీలోని పాత బాలుర హాస్టల్‌లో అద్దాలు పగిలిపోవడంతో కిటికీకి కట్టిన పరదా

అక్షర విజేత తెలంగాణ స్టేట్

ఉన్నత చదువులు చదివి.. జీవితంలో ఉత్తమంగా ఎదగాలన్న ఆశలు, ఆశయాలతో విశ్వవిద్యాలయాలకు వస్తున్న విద్యార్థులకు కనీస సదుపాయాల కొరత పరీక్ష పెడుతోంది. పీజీ పట్టాలు పొందే సంగతేమో గాని..సురక్షితంగా బయటపడితే చాలన్నట్లుగా కొన్ని వర్సిటీల్లోని హాస్టళ్లలో పరిస్థితి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఎప్పుడు ఏ ఫ్యాన్ ఊడి నెత్తి పగలగొడుతుందో.. పైకప్పు పెచ్చు పైనపడుతుందోనన్న భయం విద్యార్థులను వెంటాడుతోంది. ఇటీవల కాకతీయ విశ్వవిద్యాలయంలోని హాస్టల్ గదిలో సీలింగ్ ఫ్యాన్ మీద పడి ఓ విద్యార్థిని తీవ్రంగా గాయపడటం ఇందుకు ఉదాహరణ. కొత్త విద్యాసంవత్సరం(2024-25) ప్రారంభం కానున్న నేపథ్యంలమిగతా 2 పేజీలో

### రాష్ట్రంలోని వర్సిటీలకు అభివృద్ధి నిధులు ఇలా(రూ.కోట్లలో)

| సంవత్సరం | కేటాయింపు | విడుదల |
|---|---|---|
| 2017–18 | 420 | 200(సుమారు) |
| 2018–19 | 210 | 80 |
| 2023–24 | 500 | 0 |

## దార్శనిక నేత వెంకయ్యనాయుడు

-ఆయన జీవితంస్ఫూర్తిదాయకం: ప్రధాని -మోదీ మాజీ ఉప రాష్ట్రపతిపై మూడు పుస్తకాల ఆవిష్కరణ
-ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని సవరించాలి: వెంకయ్య



అక్షర విజేత తెలంగాణ స్టేట్

దేశ ప్రయోజనాలే పరమావధిగా భావించి రాజకీయాలను, అధికారాన్ని ప్రజలకు సేవచేసే మార్గంగాఎంచుకుని ముందుకు సాగిన నేత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. మంచి ఆలోచనలు, గొప్ప వ్యక్తిత్వం, దార్శనికతల మేలు కలయికే వెంకయ్యనాయుడని, ఆయన జీవితం తనతోపాటు లక్షల మంది కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని మోదీ అన్నారు. ఏబీవీపీ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన 'భారతమాతకు జై' అనే సంకల్పంతో భాజపా మహా వటవృక్షంగా ఎదగడంలో కీలకపాత్ర పోషించారని ప్రధాని కొనియాడారు. జులై 1వ తేదీ వెంకయ్యనాయుడు 75వ ప్రధాని కొనియాడారు. జులై 1వ తేదీ వెంకయ్యనాయుడు 75వ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన కుటుంబసభ్యులు ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ప్రధానమంత్రి దిల్లీ నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. వెంకయ్యనాయుడు జీవితానికి సంబంధించిన మూడు పుస్తకాలు 'వెంకయ్యనాయుడు.. ఏ లైఫ్ ఇన్ ప్రధానమంత్రి దిల్లీ నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. వెంకయ్యనాయుడు జీవితానికి సంబంధించిన మూడు పుస్తకాలు 'వెంకయ్యనాయుడు.. ఏ లైఫ్ ఇన్ సర్వీస్' (జీవన ప్రస్థానం), 'సెలబ్రేటింగ్ భారత్' (13వ ఉపరాష్ట్రపతిగా ఐదేళ్ల ప్రయాణం), 'మహానేత' (జీవన చిత్ర మాలిక)లను ఆవిష్కరించారు మిగతా 2 పేజీలో

## 1,320 మెగావాట్ల విద్యుదుత్పత్తికి ఆటంకం

-బీటీపీఎస్‌లో పిడుగుపాటుతో 270 మె.వా...
-కేటీపీఎస్‌లో బాయిలర్‌ట్యూబ్ లీకుతో 800 మె.వా. ఉత్పత్తికి విఘాతం
-వార్షిక మరమ్మతులతో మరో 250 మె.వా. ఉత్పత్తి నిలుపుదల



'అక్షర విజేత తెలంగాణ స్టేట్

పిడుగుపాటుతో దగ్ధమైన జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్

పాల్వంచ, మణుగూరు పట్టణం, న్యూస్‌టుడే: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రెండు ప్రధాన విద్యుత్తు కేంద్రాల్లో ఏకంగా 1,320 మెగావాట్ల విద్యుదుత్పత్తికి విఘాతం ఏర్పడింది. ఇందులో 1070 మె.వా. ఉత్పత్తికి పిడుగుపాటు, బాయిలర్ ట్యూబ్ లీకు కారణం కాగా.. వార్షిక మరమ్మతులతో మరో 250 మె.వా. ఉత్పత్తి 15 రోజులుగా నిలిచిపోయింది. రాష్ట్రంలోని జెన్కో గ్రిడ్‌కు థర్మల్ విద్యుత్కేంద్రాల ద్వారా రోజుకు 4,042 మెగావాట్ల విద్యుత్తు సరఫరా అవుతోంది. ప్రస్తుతం 1,320 మెగావాట్ల ఉత్పత్తికి విఘాతం ఏర్పడడంతో రాష్ట్ర గ్రిడ్‌కు జరిగే సరఫరాలో భారీగా లోటు ఏర్పడింది. అయితే వ్యవసాయ విద్యుత్తు డిమాండ్ ఇంకా మొదలు కాకపోవడంతో ఇబ్బందులు తలెత్తకపోవచ్చని జెన్కో యాజమాన్యం భావిస్తోంది.మణుగూరులోని భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం (బీటీపీఎస్)లో 270 మెగావాట్ల సామర్థ్యం గల 4 యూనిట్లు కలిపి 1080 యూనిట్ల ఉత్పత్తిని కొనసాగిస్తున్నాయి. మొదటి యూనిట్‌లోని జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ బుష్‌లపై శనివారం రాత్రి 7.26 గంటలకు పిడుగుపడింది. వాటిల్లోని ఆయిల్ కారణంగా యూనిట్‌లో మంటలు వ్యాపించాయి. దీంతో యూనిట్‌ను షట్‌డౌన్ చేశారు. ఈ యూనిట్‌లో విద్యుదుత్పత్తి పునరుద్ధరణకు మరో రెండు నెలలు పట్టొచ్చని అంచనా. పిడుగుపాటుతో బీటీపీఎస్‌కు సుమారు రూ.25 కోట్ల నష్టం వాటిల్లినట్లు జెన్కో డైరెక్టర్ (థర్మల్) లక్ష్మయ్య వెల్లడించారు. ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు సమీప చిమ్నీ, కూలింగ్ టవర్ల వద్ద పిడుగుపాటును నిరోధించే వ్యవస్థలు ఉన్నా ప్రమాదం జరగడంతో.. వాటి సామర్థ్యంపై విచారణ చేపట్టారు. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్) సహకారంతో జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేయనున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ లోపల 80 కిలో లీటర్ల ఆయిల్ ఉంటుంది. దానికి మంటలు అంటుకుని ఉంటే యూనిట్ మొత్తానికి ప్రమాదం ఏర్పడి ఉండేదని భావిస్తున్నారు. కేటీపీఎస్‌లో... యూనిట్ మొత్తానికి ప్రమాదం ఏర్పడి ఉండేదని భావిస్తున్నారు.

కేటీపీఎస్‌లో...పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) ఏడో దశ కర్మాగారంలో ఆదివారం ఉదయం 11 గంటలకు బాయిలర్ ట్యూబ్ లీకైంది. దీంతో 800 మెగావాట్ల విద్యుదుత్పత్తికి విఘాతం ఏర్పడింది. మరమ్మతులకు అయిదు రోజులు పట్టొచ్చని ఇంజినీరింగ్ మిగతా 2 పేజీలో

## తెలంగాణ ఏర్పాటులో డీఎస్ పాత్ర కీలకం

ప్రజలకు ఆయన సేవలు గుర్తుండేలా చర్యలు చేపడతాం
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
పీసీసీ మాజీ అధ్యక్షుడికి నివాళి



అక్షర విజేత తెలంగాణ స్టేట్

పీసీసీ మాజీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని.. ఆయన కృషి మరువలేనిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డి.శ్రీనివాస్ నివాసంలో ఆయన పార్థివదేహంపై సీఎం పుష్పగుచ్ఛం ఉంచి.. నివాళులర్పించారు. డి.శ్రీనివాస్ కుమారులు ఎంపీ అర్వింద్, సంజయ్ సహా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. డి.శ్రీనివాస్ విద్యార్థి దశ నుంచి రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కీలక నేతగా కొనసాగారన్నారు. 2004లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో ఎంతో కృషి చేశారని.. 2009లోనూ ఆయన సారథ్యంలోనే పార్టీకి మళ్లీ అధికారం దక్కిందని గుర్తుచేశారు. పార్లమెంటులో డి.శ్రీనివాస్‌ను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించేవారని చెప్పారు. ఆయన మరణం కాంగ్రెస్‌కు తీరని లోటన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. చనిపోయాక తనపై కాంగ్రెస్ జెండా కప్పాలనేది ఆయన కోరిక అని, అందుకే ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు సహా ముఖ్య నేతలను పంపి.. దాన్ని నెరవేర్చామని చెప్పారు. ఆయన ప్రజలకు అందించిన సేవలు గుర్తించి.. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వివరించారు. డి.శ్రీనివాస్ మృతికి అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలు సంతాపం తెలిపారన్నారు. ఆయన గౌరవం ఇనుమడించేలా, ప్రజలు, అభిమానులు సేవలను గుర్తుంచుకునేలా చర్యలు చేపడతామని తెలిపారు. కుటుంబ సభ్యులతో చర్చించాక.. ఆయన జ్ఞాపకార్థం ఏం చేయాలో నిర్ణయిస్తామన్నారు. డీఎస్ పార్థివదేహానికి కాంగ్రెస్ ఎంపీ సురేశ్(కేరళ) నివాళులు అర్పించారు.

అనంతరం నిజామాబాద్‌లో అంతిమయాత్ర చేపట్టారు. నగర శివారులోని వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. డి.శ్రీనివాస్ చితికి పెద్ద కుమారుడు సంజయ్ నిప్పంటించారు. పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వివేక్, సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డి, మధుయాస్కీగౌడ్, వీహెచ్, లగడపాటి రాజగోపాల్‌లు.. డి.శ్రీనివాస్‌కు నివాళులు అర్పించారు.డి.శ్రీనివాస్ మృతికి దీపా దాస్‌మున్షీ సంతాపంపీసీసీ మాజీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్(డీఎస్).. సిద్ధాంతాన్ని నమ్మిన క్రమశిక్షణ గల నాయకుడని ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ పేర్కొన్నారు. మిగతా 2 పేజీలో




# మండల, జిల్లా పరిషత్‌లలోనూ ప్రత్యేకాధికారుల పాలన!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల మాదిరిగానే మండల, జిల్లా పరిషత్‌లలోనూ ప్రత్యేకాధికారుల పాలనకు రంగం సిద్ధమైంది. ఎంపీపీలు, జడ్పీ ఛైర్‌పర్సన్ల పదవీకాలం జులై 3, 4 తేదీల్లో ముగియనుండగా.. వారి స్థానంలో ప్రత్యేకాధికారుల నియామకం చేపట్టనున్నారు. జిల్లా పరిషత్‌లకు జిల్లా కలెక్టర్లను, మండల పరిషత్‌లకు జిల్లాస్థాయి అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఒకట్రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేయనుంది. 2019 మే నెలలో 539 జడ్పీటీసీబీ 5,817 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అదే ఏడాది జులై మూడో తేదీన మండల పరిషత్‌లకు పాలకవర్గాలు ఏర్పడ్డాయి. అధ్యక్ష, ఉపాధ్యక్షులతో పాటు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. జులై నాలుగో తేదీన 28 జిల్లా పరిషత్‌లకు.. ఆగస్టు 7న ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జడ్పీలకు ఛైర్‌పర్సన్లు, వైస్‌ఛైర్‌పర్సన్లు, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంతో ముడిపడి ఉన్నందున ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలను వాయిదా వేసిన ప్రభుత్వం తాజాగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను, జడ్పీ ఛైర్‌పర్సన్లు, ఎంపీపీల ఎన్నికలను వాయిదావేసి ప్రత్యేకాధికారులను నియమించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జాబితాను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. దీనిని ఆమోదించిన అనంతరం ఉత్తర్వులు జారీ అవుతాయి. దీని ప్రకారం తెలంగాణలోని మండల పరిషత్‌లకు జులై నాలుగో తేదీ నుంచి జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపడతారు. ఐదో తేదీన 28 జిల్లా పరిషత్‌లకు.. ఆగస్టు 7న ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జడ్పీలకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు స్వీకరిస్తారు.

**పంచాయతీల్లో ఫిబ్రవరి నుంచి..**

రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీల్లో జనవరిలో సర్పంచుల పదవీకాలం ముగియగా.. ఫిబ్రవరి నుంచి ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. గెజిటెడ్ అధికారులను ఆయా స్థానాల్లో నియమించారు. త్వరలో మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకూ నియమించనుండటంతో స్థానిక సంస్థల్లో మొత్తం అధికారుల పాలనే సాగనుంది. ప్రత్యేకాధికారుల పాలన ఆరు నెలల వరకు నిర్వహించేందుకు ప్రభుత్వానికి అధికారం ఉంది. ఈ లెక్కన జులై వరకు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. అయితే మరో 6 నెలలు వీటికి ప్రత్యేకాధికారుల పాలన పొడిగించే అవకాశం ఉంది.

**బీసీ రిజర్వేషన్లు తేలాకే..!**

బీసీ రిజర్వేషన్ల అంశంతో ఎన్నికలు ముడిపడి ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం కులగణన అనంతరం ఈ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది. వచ్చే ఆగస్టుతో బీసీ కమిషన్ పాలకమండలి గడువు ముగిశాక కొత్త పాలకమండలిని నియమించి కులగణన చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. డిసెంబరు వరకు ఆ ప్రక్రియ కొనసాగే వీలుంది. అంతవరకు గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగవు. మరోవైపు జులైలో మండల, జిల్లా పరిషత్‌లలో ప్రత్యేకాధికారుల పాలన మొదలవుతుండగా.. వాటికి డిసెంబరు వరకు గడువు ఉంటుంది. అప్పటికి ఎన్నికలు జరిగితే 2025 నుంచి కొత్త పాలకవర్గాలు ఏర్పడే అవకాశం ఉంటుంది.

# వసతుల్లేని వర్సిటీలు!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

**తెలంగాణ వర్సిటీలోని పాత బాలుర హాస్టల్‌లో అద్దాలు పగిలిపోవడంతో కిటికీకి కట్టిన పరదా**

నిధుల కేటాయింపుతో సరి..

విశ్వవిద్యాలయాల్లో వివిధ అభివృద్ధి పనులకు బడ్జెట్‌లో కొన్నిసార్లు నిధులు కేటాయించినా.. కాగితాలకే పరిమితమవుతున్నాయి. వేతనాల చెల్లింపులకు ఇచ్చే బ్లాక్ గ్రాంట్‌తో పాటు అభివృద్ధి పనుల నిమిత్తం ఎనిమిది విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం 2017-18 బడ్జెట్‌లో రూ.420 కోట్లు, 2018-19లో రూ.210 కోట్లు కేటాయించింది. వాటిలో సగం కూడా విడుదల చేయలేదు. పాలమూరు వర్సిటీకి 2017-18లో రూ.40 కోట్లలో రూ.12 కోట్లే విడుదలయ్యాయి. 2018-19లో రూ.20 కోట్లకు గాను ఒక్క రూపాయీ ఇవ్వలేదు. ఓయూకు 2017-18లో రూ.200 కోట్లు కేటాయించినా.. రూ.50 కోట్లే అందాయి. 2018-19లో రూ.60 కోట్లు ప్రకటించగా.. ఒక్క రూపాయీ ఇవ్వలేదు. 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి 2022-23 వరకు అసలు నిధులే మంజూరు చేయలేదు. గత బడ్జెట్(2023-24)లో అభివృద్ధి పనులకు రూ.500 కోట్లు కేటాయిస్తున్నట్లు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. ఒక్క రూపాయీ విడుదల చేయలేదు. వేతనాల కోసం ఇచ్చే బ్లాక్ గ్రాంట్ పూర్తిస్థాయిలో రావాలంటే విద్య, ఆర్థిక శాఖల చుట్టూ తిరగాల్సిందే. అంబేద్కర్ వర్సిటీకి గత ఆర్థిక సంవత్సరంలో రూ.18.97 కోట్లు కేటాయించగా.. ఇప్పటివరకు రూ.14.98 కోట్లు మాత్రమే అందాయి. బాసర ఆర్జీయూకేటీకి 2019-20 నుంచి 2023-24 వరకు రూ.176 కోట్లు కేటాయించగా.. రూ.133.04 కోట్లు మాత్రమే అందాయి. ఒకట్రెండు తప్ప మిగిలిన వర్సిటీల పరిస్థితి ఇదే. మహిళా విశ్వవిద్యాలయానికి రూ.100 కోట్లు కేటాయిస్తామన్న ప్రకటన ప్రహసనంగా మారింది. 2022-23లో ఒక్క పైసా ఇవ్వలేదు. 2023-24లోనూ అదే మాట చెప్పారు. ఇచ్చింది శూన్యమే.

**కాకతీయ.. ఊడుతున్న పెచ్చులు**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని పద్మాక్షి హాస్టల్‌లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని విద్యార్థినులు వాపోతున్నారు. హాస్టళ్ల చుట్టుపక్కల పిచ్చిమొక్కలు, పొదలు పెరగడంతో పాములు సంచరిస్తున్నాయని భయాందోళనలకు గురవుతున్నారు. భోజనం నాణ్యంగా ఉండటం లేదని ధర్నాలు చేసినా పరిస్థితిలో మార్పు రాలేదు. పోతన హాస్టల్ భవనం దాదాపు 45 ఏళ్ల క్రితం నిర్మించినది కావడంతో గదుల్లో పెచ్చులు ఊడిపడుతున్నాయి. గ్రంథాలయం.. వంద మంది వస్తే చాలు కిక్కిరిసిపోతోంది. విద్యార్థులే సొంతంగా కుర్చీలు తెచ్చుకోవాల్సి వస్తోంది.

**ఓయూ.. అరకొరగా మూత్రశాలలు**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హాస్టళ్ల నిర్వహణ అధ్వానంగా మారింది. గతంలో సీ హాస్టల్‌లో ఫ్యాన్ ఊడి.. ఓ విద్యార్థిపై పడింది. లా కళాశాల విద్యార్థులుండే ఈ-1 హాస్టల్‌లో పైకప్పు పెచ్చులు ఎప్పుడు మీద పడతాయో అన్న పరిస్థితి ఉంది. ఈ-1, డీ హాస్టల్, ఎన్‌ఆర్‌ఎస్‌లో మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిపోయినన్ని లేవు. వసతిగృహాల్లోకి పాములు వస్తున్నాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. నాసిరకం భోజనంపై విద్యార్థులు తరచూ ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి తలెత్తుతోంది.

తెలంగాణ వర్సిటీ.. హాస్టల్ కిటికీలకు పరదాలే గతి

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో పాత బాలుర వసతిగృహంలోని గదుల్లో చాలాచోట్ల పెచ్చులూడాయి. పలు గదులకు, కిటికీలకు తలుపులు లేవు. విద్యార్థులు కిటికీలకు పరదాలు కట్టుకోవాల్సిన దుస్థితి. నూతన బాలుర వసతిగృహంలోని గదుల్లో గోడలు పగుళ్లు తేలాయి. విద్యార్థినులకు ఒకే వసతిగృహం ఉంది. దీంతో గదుల్లో సామర్థ్యానికి మించి ఉంటున్నారు. కొన్ని కిటికీలకు తలుపులు లేకపోవడంతో తరచూ విషపు పురుగులు లోనికి వస్తున్నాయి.

**జేఎన్‌టీయూహెచ్.. ట్యాప్‌లు లేవ్**

జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల.. వసతిగృహాలు.. వర్సిటీ ఆవరణలో అనేక సమస్యలు తిష్ఠ వేశాయి. మూత్రశాలల్లో ట్యాప్‌లు లేని సింక్‌లు, పైపులు ఊడిపోయిన పలకలు దర్శనమిస్తున్నాయి. అపరిశుభ్రత, దుర్వాసన కారణంగా విద్యార్థులు వినియోగించలేని పరిస్థితి ఉంది. చేతులు, ప్లేట్లు శుభ్రం చేసుకునే చోటా అపరిశుభ్రత తాండవిస్తోంది. వర్సిటీ ఆవరణలో వరదనీటి కాలువలపై మూతలు ధ్వంసమయ్యాయి. చిన్న, చిన్న మరమ్మతులు, నిర్వహణ పనుల కోసం రూ.30 వేలు అందుబాటులో ఉంటాయి. ఆ నిధులు ఖర్చయిపోతే మళ్లీ అంతే నిధులను వినియోగించుకోవచ్చు. రూ.లక్షల్లో అవసరమైనప్పుడు ఈసీ అనుమతి తీసుకొని పనులు చేపట్టే వెసులుబాటు ఉన్నప్పటికీ.. ఈ దిశగా అధికారులు చొరవ తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి.

**పాలమూరు.. మరుగుదొడ్లకు తలుపుల్లేవు**

పాలమూరు వర్సిటీలోని ఫార్మసీ కళాశాల వసతిగృహాల్లో విద్యుత్తు తీగలు బయటకు వచ్చి ప్రమాదకరంగా ఉన్నాయి. ట్యూబ్‌లైట్లు వేలాడుతున్నాయి. భోజనశాలలో కుర్చీలు, బెంచీలు సరిపడా లేవు. మహిళా వసతిగృహాల్లో నలుగురికి మాత్రమే సరిపోయే గదిలో 8 నుంచి 12 మంది వరకు ఉండాల్సి వస్తోంది. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు పూర్తిగా అందుబాటులో లేవు. మరుగుదొడ్లకు తలుపుల్లేవు. ఐదేళ్లుగా నిధులు రాక చిన్న, చిన్న పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. మైనర్, మేజర్ మరమ్మతులు, ఇతర పనులు చేపట్టేందుకు టెండర్లు పూర్తయ్యాయని, ఎన్నికల కోడ్ నేపథ్యంలో పెండింగ్‌లో ఉండిపోయిందని ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

**తెలుగు విశ్వవిద్యాలయం.. ఊడిపోతున్న స్లాబ్ పెచ్చులు**

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నాంపల్లి ప్రాంగణంలో ఆడిటోరియం సమీపంలో స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయి. మరుగుదొడ్లకు తలుపులు సరిగా లేవు. బాచుపల్లిలో వంద ఎకరాల్లో కొత్త క్యాంపస్ అందుబాటులోకి వచ్చింది. పాత భవనంలో కొన్ని కోర్సులు నడుస్తున్నాయి. రెండు ప్రాంగణాలకు కలిపి కనీసం రూ.20 కోట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నాంపల్లి ప్రాంగణంలోని సమస్యల్ని పరిష్కరించడానికి రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలు అవసరం. వర్సిటీకి ప్రత్యేకంగా అభివృద్ధి నిధులు ఉండవని, గ్రాంట్‌లో నుంచే ఖర్చు చేసుకోవాల్సి ఉంటుందని ఇంజినీరింగ్ విభాగం అధికారులు చెబుతున్నారు.

# దార్శనిక నేత వెంకయ్యనాయుడు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

దేశ ప్రయోజనాలే పరమావధిగా భావించి రాజకీయాలను, అధికారాన్ని ప్రజలకు సేవచేసే మార్గంగాఎంచుకుని ముందుకు సాగిన నేత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. మంచి ఆలోచనలు, గొప్ప వ్యక్తిత్వం, దార్శనికతల మేలు కలయికే వెంకయ్యనాయుడని, ఆయన జీవితం తనతోపాటు లక్షల మంది కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని మోదీ అన్నారు. ఏబీవీపీ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన 'భారతమాతకు జై' అనే సంకల్పంతో భాజపా మహా వటవృక్షంగా ఎదగడంలో కీలకపాత్ర పోషించారని ప్రధాని కొనియాడారు. జులై 1వ తేదీ వెంకయ్యనాయుడు 75వ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన కుటుంబసభ్యులు ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ప్రధానమంత్రి దిల్లీ నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడు జీవితానికి సంబంధించిన మూడు పుస్తకాలు 'వెంకయ్యనాయుడు.. ఏ లైఫ్ ఇన్ సర్వీస్' (జీవన ప్రస్థానం), 'సెలబ్రేటింగ్ భారత్' (13వ ఉపరాష్ట్రపతిగా ఐదేళ్ల ప్రయాణం), 'మహానేత' (జీవన చిత్ర మాలిక)లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకయ్యనాయుడు దంపతులు, తెలంగాణ, మిజోరం గవర్నర్లు సీపీ రాధాకృష్ణన్, కంభంపాటి హరిబాబు, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు, తెలంగాణ, ఏపీ హైకోర్టుల న్యాయమూర్తులు జస్టిస్ రామకృష్ణప్రసాద్, జస్టిస్ హరినాథ్, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఏపీ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు, ఏపీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సత్యకుమార్, జీఎంఆర్ గ్రూపు అధినేత గ్రంధి మల్లికార్జునరావు, మాజీ ఎంపీలు మురళీమోహన్, కంభంపాటి రామ్మోహన్‌రావు, సి.రామచంద్రయ్య సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వెంకయ్యనాయుడికి ప్రధాని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రసంగిస్తూ.. 'వెంకయ్య జీవితానికి సంబంధించిన పుస్తకాలు ప్రజలకు ప్రేరణగా నిలుస్తాయి. దేశసేవలో సరైన మార్గాన్ని నిర్దేశిస్తాయి. సుదీర్ఘకాలం వెంకయ్యనాయుడితో కలసి పనిచేసే అవకాశం నాకు కలిగింది. తెలుగు రాష్ట్రాల్లో భాజపా ఇంత మంచి స్థాయిలో ఉందంటే వెంకయ్యనాయుడు లాంటివారే కారణం. 50 ఏళ్ల నాటి ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో ఆయన ప్రాణాలు పణంగా పెట్టి పోరాడి, 17 నెలలు జైల్లో ఉన్నారు. వాజ్‌పేయి మంత్రివర్గంలో వెంకయ్య ఏ శాఖ కోరుకున్నా దక్కేది. కానీ పేదలు, రైతులు, గ్రామీణ ప్రాంతాలకు సేవచేయాలనే సంకల్పంతో గ్రామీణాభివృద్ధిశాఖ కావాలని ఎంచుకోవడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం. 2014లో మా మంత్రివర్గంలో పట్టణాభివృద్ధిశాఖ మంత్రిగా.. స్మార్ట్‌సిటీ మిషన్, అమృత్ మిషన్ వంటి ఎన్నో కార్యక్రమాలకు నాంది పలికారు. ఆయన వాక్చాతుర్యం, చతురత అద్భుతం. వెంకయ్యనాయుడి మాటల్లో గంభీరత, దార్శనికత ఉంటాయి. మేం ఆర్టికల్ 370 రద్దు బిల్లును మొదట రాజ్యసభలో ప్రవేశపెట్టాల్సి వచ్చింది. అక్కడ మాకు మెజారిటీ లేకపోయినా.. ఇతర పార్టీల మద్దతు కూడగట్టి బిల్లు నెగ్గేలా చేయగలగడం వెంకయ్యనాయుడికే సాధ్యమైంది. మకర సంక్రాంతి లేదా తెలుగు పండుగల సందర్భంగా దిల్లీలో ఆయన ఇచ్చే ఆతిథ్యం కోసం అంతా ఎదురుచూసేవాళ్లం. 2047లో అభివృద్ధి చెందిన భారతదేశం స్వాతంత్ర శతాబ్ది ఉత్సవాలను జరుపుకోనుంది. వెంకయ్యనాయుడు కూడా తమ జీవన శతాబ్ది వేడుకలు జరుపుకోవాలి' అంటూ ప్రధాని ఆకాంక్షించారు.

**ప్రసంగిస్తున్న వెంకయ్యనాయుడు**

భారతీయ భాషలకు ప్రాధాన్యమివ్వాలి: వెంకయ్యనాయుడుబడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ అద్భుతంగా సేవలు అందిస్తున్నారని వెంకయ్యనాయుడు అన్నారు. దేశంలో రెండో అత్యున్నత పదవి నుంచి విరమణ చేసిన తర్వాత తాను రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరాలను తొలగించి.. వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలన్నారు. అవసరమైనంత కాలం ఉచిత బియ్యంతో పేదలకు ప్రభుత్వం అండగా నిలవొచ్చని.. కానీ ఉచితాలను అలవాటు చేయడం సరికాదన్నారు. భారతీయ భాషలను ప్రోత్సహించడం మంచి పరిణామమన్నారు. పార్లమెంట్, విద్యావ్యవస్థలు, న్యాయస్థానాల్లో కూడా వ్యవహారాలన్నీ భారతీయ భాషల్లో కొనసాగాలని ఆకాంక్షించారు. మొదట మాతృభాష, తర్వాత సోదరభాష, తర్వాతే ఏ ఇతర భాష అయినా అని అన్నారు. రాజకీయ పార్టీలంటే గౌరవం తగ్గిపోతోందని, ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉన్నారో తెలియని పరిస్థితి ఉందన్నారు. పార్టీ మారినప్పుడు అనివార్యంగా రాజీనామా చేయాలన్నారు. పార్టీ ఫిరాయింపుల నిరోధకచట్టంలో లొసుగులున్నాయని, పదో షెడ్యూలును సవరించాల్సి ఉందన్నారు.

# 1,320 మెగావాట్ల విద్యుదుత్పత్తికి ఆటంకం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

కేటీపీఎస్‌లో... పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) ఏడో దశ కర్మాగారంలో ఆదివారం ఉదయం 11 గంటలకు బాయిలర్ ట్యూబ్ లీకైంది. దీంతో 800 మెగావాట్ల విద్యుదుత్పత్తికి విఘాతం ఏర్పడింది. మరమ్మతులకు అయిదు రోజులు పట్టొచ్చని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఇక్కడి అయిదో దశ యూనిట్ (ఉత్పత్తి సామర్థ్యం 250 మెగావాట్లు)లో రూ.10 కోట్ల వ్యయంతో జూన్ 15 నుంచి వార్షిక మరమ్మతులు మొదలయ్యాయి. జులై నెలాఖరులోగా ప్లాంట్‌లో ఉత్పత్తిని పునరుద్ధరించనున్నారు.

**ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష**

బీటీపీఎస్‌లోని మొదటి యూనిట్ పిడుగుపాటు కారణంగా షట్‌డౌన్ కావడంపై ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా మధిరలో సమీక్షించారు. ఘటనపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
సోమవారం జూలై 1,2024

# జోరుగా సాగుతున్న బోనాల జాతర



అక్షర విజేత ఆసిఫాబాద్ జిల్లాప్రతినిధి

ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామంలో జోరుగా సాగుతున్న బోనాలు జాతర ప్రజలందరూ కలిసి వర్షాలు కురవాలని పాడి పంటలు మంచిగా పండాలని ఈరోజు కొమరవెల్లి గ్రామంలో ఇంటింటికి గడపగడపకు పోచమ్మ తల్లికి బోనాలతో వెళ్లి నైవేద్యం మరియు మేకలతో మొక్కలు చెల్లించుకున్నారు

దీంతోపాటు భూలక్ష్మి అయినా ఊరు దేవతకు మరియు భీమన్నకు కూడా ఏటలతో పెద్ద ఎత్తున అందరు కలిసి మొక్కులు చెల్లించుకున్నారు ప్రతి ఏటా కూడా అందరూ కలిసి బోనాల జాతర సంబరాలతో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరుగుతుందిఈ జాతర కొమరవెల్లి గ్రామస్తులు అందరూ కలిసి చేసుకుంటున్న జాతర

# ఆయుస్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

ప్రాథమిక ఆయుస్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఇంఛార్జి మంత్రి సీతక్క,సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరేష్ బాబు ప్రారంభించారు. కాగజ్ నగర్ మండలం విలేజ్ నంబర్ 12లో ఆదివారం జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ. 150 లక్షల అంచనాతో నిర్మించిన ఆయుస్మాన్ ఆరోగ్య మందిరాన్ని మంత్రిప్రారంభించారు. కలెక్టర్ వెంకటేష్ దౌత్రే, జాయింట్ కలెక్టర్లు తివారీ, వేణు, జడ్పీ ఇంఛార్జి చైర్మన్ కోనేరు కృష్ణ తదితరులున్నారు.

# కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి



అక్షర విజేత, కొమురవెల్లి:

భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ మెజారిటీతో విజయం సాధించాలని స్వామివారికి కట్టిన ముడుపు ఆదివారం రోజున చెల్లించుకుని, స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కొమ్మూరి రాకేష్ రెడ్డి, మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన బెజ్జంకి కానిస్టేబుల్ యాదగిరి



అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేట పట్టణానికి చెందిన సిద్దిపేట ఒక ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న బెజ్జంకి కానిస్టేబుల్ యాదగిరి, వెంటనే స్పందించి సిద్దిపేట మిత్ర బ్లడ్ బ్యాంకు వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చికిత్స ఆమె యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంవత్సరం ఆదివారం రోజు 30 తారీకు వరకు ఆసుపత్రిలో చికిత్స అత్యవసర పరిస్థితుల్లో పొందుతున్న వ్యక్తులకు, పోలీస్ అధికారులు సిబ్బంది కలసి 102 మంది రక్తదానం చేయడం జరిగింది.

# ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందేందుకు మరో అవకాశం.!

## 2వ దశ దరఖాస్తు సమర్పణ ప్రారంభమైంది




అక్షర విజేత నేలకొండపల్లి

ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందేందుకు మరో అవకాశం.! 2వ దశ దరఖాస్తు సమర్పణ ప్రారంభమైందిఈ పథకం సదుపాయం చిన్న గ్రామాల్లో కూడా అందుబాటులో ఉండాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం, ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్‌తో పాటు ప్రతి నెల గ్యాస్ సిలిండర్ పొందేందుకు సబ్సిడీ ఇవ్వబడుతుంది.

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ఇది కేంద్ర ప్రభుత్వ పథకం. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు అతి తక్కువ ధరకు వంటగ్యాస్ సరఫరా చేయడం ఈ పథకం లక్ష్యం. మే 1, 2016న ఈ పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకం ఇప్పుడు ఉజ్వల యోజన 2.0గా పేరు మార్చబడింది.

**ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు**

ఈ పథకంలోని సౌకర్యాలు చిన్నచిన్న గ్రామాలకు కూడా అందాలనేది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమని, ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్‌తో పాటు ప్రతినెలా గ్యాస్ సిలిండర్ పొందేందుకు సబ్సిడీని కూడా అందజేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో నివసించే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుంది. తద్వారా గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వంట చేసుకోవచ్చు. ఈ పథకం 2016లో అమలు చేయబడింది మరియు ఇప్పటికే 1 కోటి మందికి పైగా లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ కనెక్షన్‌ను పొందారు. ఇప్పుడు ఉజ్వల యోజన 2వ దశ ప్రక్రియ ప్రారంభమైంది మరియు ఈ పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ పొందాలనుకునే వారందరూ ప్రభుత్వం నుండి అధికారిక సమాచారం పొందిన వెంటనే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు.

**పథకం యొక్క అర్హత**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన 2వ దశకు దరఖాస్తు చేసుకోవడానికి మహిళలు మాత్రమే అర్హులు,

మహిళా దరఖాస్తుదారు తప్పనిసరిగా భారతీయుడై ఉండాలి మరియు 18 సంవత్సరాల వయస్సు పూర్తి చేసి ఉండాలి.

గ్రామం నుండి దరఖాస్తుదారుడి వార్షిక ఆదాయం రూ.లక్ష లోపు ఉండాలి. నగరం నుండి దరఖాస్తుదారుడి ఆదాయం 1 లక్ష రూపాయల లోపు ఉండాలి.

దరఖాస్తుదారుని కుటుంబంలోని ఇతర సభ్యులు ఈ పథకం సదుపాయాన్ని పొంది ఉండకూడదు.

**ఈ పథకం కోసం అవసరమైన పత్రలు**

ఆధార్ కార్డు
చిరునామా ప్రూఫ్
రేషన్ కార్డు
బ్యాంక్ పాస్ బుక్
ఫోను నంబరు
పాస్‌పోర్ట్ సైజు ఫోటో
దరఖాస్తు ప్రక్రియ అధికారిక వెబ్‌సైట్

హెూమ్‌పేజీలో %ూవీ ఖశ్రీఝశ్రీఖ% యోజన 2.0 కోసం దరఖాస్తు ఎంపికను ఎంచుకోండి.

ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ గురించి మొత్తం సమాచారం వస్తుంది.

పేజీ దిగువన ఆన్‌లైన్ పోర్టల్ అనే ఆప్షన్ ఉంటుంది. దాన్ని ఎంచుకోండి.

అక్కడ కనిపించే జాబితా నుండి గ్యాస్ కంపెనీని ఎంచుకోండి

ఆపై మీ ఫోన్ నంబర్ మరియు %ూూ%తో లాగిన్ చేయండి. అప్పుడు దరఖాస్తు ఫారమ్ వస్తుంది.అక్కడ అడిగిన మొత్తం సమాచారాన్ని సరిగ్గా పూరించండి.

మొత్తం సమాచారం సరైనదేనని ధృవీకరించిన తర్వాత, దరఖాస్తు ఫారమ్ యొక్క ప్రింటవుట్ తీసుకోండి.

# హ్యాట్సాఫ్ టీం ఇండియా

## - ప్రపంచకప్ విజేత భారత జట్టుకు మంత్రి పొంగులేటి అభినందనలు



అక్షర విజేత ఖమ్మం

ఖమ్మం : టీ ట్వంటీ క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ ఘన విజయం పట్ల తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 17 ఏళ్ల నిరీక్షణ తరువాత టీ ట్వంటీ వరల్డ్ కప్ లో భారత్ విజయం తనకు సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.ఈ సందర్భంగా కెప్టెన్ రోహిత్ బృందానికి అభినందనలు తెలిపారు. టీం ఇండియా ప్రపంచ కప్ గెలవడం పట్ల దేశ ప్రజలకు , క్రికెట్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రేపటి భవిష్యత్ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని ఆకాక్షించారు.

# శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న అడిషనల్ డిసిపి యస్. మల్లారెడ్డి



అక్షర విజేత, కొమురవెల్లి:

శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని కుటుంబ సభ్యులతో యుక్తంగా స్వామివారిని దర్శించుకున్న సిద్దిపేట అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, దేవస్థానం పూజారులు శాస్త్రోత్తంగా పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న కొమురవెల్లి విద్యుత్ అధికారులు




అక్షర విజేత, కొమురవెల్లి

సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం తపస్ పల్లి గ్రామంలో కంకణాల కనకయ్య అనే వికలాంగ రైతు పట్ల విద్యుత్ శాఖ అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారు తనకున్న రెండు ఎకరాల వ్యవసాయ భూమి నుండి విద్యుత్ మెయిన్ వైర్లు వెళ్తున్నాయి అయితే గతంలో కురిసిన ఈదురు గాలులకు రెండు కరెంటు స్తంభాలు విరిగిపడినాయి అప్పుడు చాలాసార్లు విద్యుత్ శాఖ కార్యాలయం చుట్టూ తిరిగి ఏఈ కి కంప్లైంట్ చేయడం జరిగింది. దాదాపుగా 25 రోజుల తర్వాత కరెంటు స్తంభాలు పాతి వాటికి ఎలాంటి ఇన్సులేటర్ కాషారాలు ఫిట్ చేసి వైర్లు పైకి ఎత్తకుండా తాత్సారం వహిస్తున్నారు. గతంలో కరెంటు స్తంభాలను పాతిన కాంట్రాక్టర్కి తను అడిగిన మొత్తంలో డబ్బులు కూడా ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ ఇంతవరకు కూడా ఏఈ గాని లైన్మెన్ కాంట్రాక్టర్ గాని స్పందించి వైర్లను పునరుద్ధరించడం చేయట్లేదు వర్షాకాలం సీజన్ స్టార్ట్ అయి చుట్టుపక్కల అందరూ రైతులు విత్తనాలు విత్తుకుంటున్నారు కానీ ఈ భూమిని దున్నడానికి ట్రాక్టర్ వాళ్లు ఎవరు కూడా రావడం లేదు దయచేసి సకాలంలో ఉన్నతాధికారుల స్పందించి వికలాంగుడినైన నాకు సహకరించగలరు.

# బీచుపల్లి ఆలయాన్ని సందర్శించిన ఎస్పీ



అక్షర విజేత గద్వాల జూన్ 30/బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈవో రామన్ గౌడ్, అర్చకులు సందీప్, మారుతి, ప్రహ్లాద చారి పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ విశిష్టత గురించి అర్చకులు ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీని స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ సిఐ,ఎస్ఐ లు పాల్గొన్నారు.

# పోలవరం పనులు పరిశీలించిన అంతర్జాతీయ నిపుణుల బృందం





అక్షర విజేత జీలుగుమిల్లి.
పోలవరం ప్రాజెక్టు ఎందుకు నిలిచిపోయింది. ప్రాజెక్టు నిర్మాణంలో అడ్డంకులు ఏమిటి? పనులను తిరిగి ఎలా ప్రారంభించాలి అనే అంశాలపై అంతర్జాతీయ నిపుణుల బృందం పరిశీలిస్తోంది. 4 రోజుల పర్యటనలో భాగాంగా కాఫర్ డ్యామ్‌లు, డయాఫ్రమ్ వాల్‌ను పరిశీలించిన అనంతరం, పనుల పురోగతిపై నివేదిక ఇవ్వనున్నారు.పోలవరంలో కీలక సాంకేతిక సవాళ్లను పరిష్కరించేందుకు అంతర్జాతీయ జలవనరుల నిపుణుల బృందం ప్రాజెక్టును పరిశీలిస్తోంది. అమెరికా, కెనడాల నుంచి నలుగురు నిపుణులు వచ్చారు. కేంద్ర, రాష్ట్ర జలనరుల శాఖ అధికారులతో ఢిల్లీలో నిపుణులు బృందం సమావేశం అయ్యారు. అనంతరం రాత్రి రాజమండ్రికి చేరుకున్న నిపుణులు, పోలవరం ప్రాజెక్టు వద్ద అధికారులతో భేటీ అనంతరం ప్రాజెక్ట్ సైట్?ను పరిశీలిస్తున్నారు. అధికారులను అడిగి ప్రాజెక్టు వివరాలు తెలుసుకున్నారు. కెనడాకు చెందిన నలుగురు నిపుణులు శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. నేటి నుంచి వారు పోలవరంలో తమ పని ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు అంతర్జాతీయ నిపుణులు అక్కడే ఉంటారు. మొదటి రెండ్రోజుల పాటు ప్రాజెక్టును పూర్తిగా పరిశీలిస్తారు. ప్రతి కట్టడాన్ని క్షుణ్ణంగా పరిశీలించేలా పర్యటన షెడ్యూల్ సిద్ధమైంది. ఆ తర్వాత మరో రెండ్రోజుల పాటు సమస్యలను పరిష్కారాలపై మేధోమథనం చేయనున్నారు. ఇందులో పోలవరం ప్రాజెక్టు అథారిటీ ముఖ్యులు, కేంద్ర జలసంఘం నిపుణులు, సీఎస్ఎంఆర్ఎస్ సంస్థ ప్రతినిధులు, వ్యాప్కోస్, బావర్, కెల్లర్, మేఘా కంపెనీ ప్రతినిధులు, అంతర్జాతీయ డిజైన్ సంస్థ అఫ్రి ప్రతినిధులు ఇందులో పాల్గొంటారు. ఆ తర్వాత నైపుణ్య ఏజెన్సీలు, నిపుణులతో అంతర్జాతీయ నిపుణుల బృందం చర్చించనున్నారు.

**అంతర్జాతీయ స్థాయి నిపుణులు**

పోలవరం ప్రాజెక్టులో ఏర్పడ్డ అనిశ్చిత పరిస్థితులు, పెను సవాళ్ల పరిష్కారానికి అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం అవసరమని కేంద్ర జలసంఘం నిర్ణయించిన క్రమంలో ఈ అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా డిజైన్లను రూపొందించేందుకు అంతర్జాతీయ డిజైన్ ఏజెన్సీ అఫ్రి సాయం తీసుకుంటున్నారు. వీరికి తోడు అమెరికాకు చెందిన డేవిడ్ బి పాల్, గియాన్ ఫ్రాంకో డి సిస్కో, సీస్ హించ్‌బెర్గర్, కెనడాకు చెందిన రిచర్డ్ డోన్నెల్లీలు నియమితులయ్యారు. పోలవరం ప్రాజెక్టులో సవాళ్లకు సంబంధించిన కీలక అంశాల్లో వీరంతా నిపుణులు. అంతర్జాతీయ డ్యాం భద్రత నైపుణ్యం, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్, స్ట్రక్చరల్ సొల్యూషన్స్, సివిల్ ఇంజినీరింగ్, హైడ్రాలిక్ నిర్మాణాలు, జియో టెక్నికల్ ఇంజినీరింగ్ వంటి అంశాల్లో వీరికి అంతర్జాతీయ స్థాయి నైపుణ్యం ఉండటంతో వీరిని ఎంచుకున్నట్లు కేంద్ర జలసంఘం పేర్కొంటోంది.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

### అన్నదానం మహా దానం - నంగునూరి సత్యనారాయణ



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద వాసవి సేవా సమితి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్,సీనియర్ నాయకుడు నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహా దానం అని ఆర్యవైశ్య నాయకులు కీర్తి శేషులు దూబకుంట నాగభూషణం వర్ధంతి సందర్భంగా వారి కుమారులు రుక్మయ్య , లచ్చులు కుటుంబ సభ్యుల సౌజన్యంతో దాదాపు 300 మందికి అన్నదానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,ఐ వి ఎఫ్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్, దొంతుల సత్యనారాయణ, రుక్మయ్య, లచ్చులు, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో 30/06/2024 డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క పర్యటన

**ఖమ్మంలో ప్రయివేటు ఆసుపత్రిని ప్రారంభించనున్న డిప్యూటి సీఎం**

**మధిర నియోజకవర్గంలోని చింతకానిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రేపు రాత్రికి మధిర క్యాంపు కార్యాలయంలో డిప్యూటి సీఎం బస**

**మధిర నుంచి హైద్రాబాద్‌కు సోమవారం తిరుగు ప్రయాణం**



అక్షర విజేత ఖమ్మం
గౌరవ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ఖమ్మంలో జిల్లాలో పర్యటిస్తారు. హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు బయలుదేరుతారు. ఖమ్మంకు చేరుకునే డిప్యూటి సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాగం, పార్టీ జిల్లా నాయకులు, శ్రేణులు స్వాగతం పలుకుతారు. ఉదయం 11గంటలకు ఆర్‌సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హస్పిటల్‌ను ప్రారంభిస్తారు. ఆక్కడి నుంచి చింతకాని మండలం గాంధినగర్ కు చేరుకొని రూ.175లక్షలతో గాంధినగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆతరువాత మధిర మండలం వంగవీడు గ్రామానికి మధ్యాహ్నం 1.15గంటలకు చేరుకుంటారు. రూ. 30 కోట్లతో బోనకల్లు-అల్లపాడు- వంగవీడు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధిర క్యాంపు కార్యాలయానికి మధ్యాహ్నం 2గంటలకు చేరుకుంటారు. భోజన విరామం ఆనంతరం మధ్యాహ్నం 3గంటలకు మధిర మండలం చిలుకూరు గ్రామంలోని శివాలయం వద్ద రూ.70లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. రూ. 285లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. తరువాత మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకుంటారు. రూ. 275 లక్షలతో మర్లపాడు నుంచి పెనుగొలను-సిద్దినేని గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్తాపన చేస్తారు. ఆతరువాత మాటూరు గ్రామానికి చేరుకొని రూ.500లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఆనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పాల్గొంటారు. ఆతరువాత రాత్రికి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడే బస చేస్తారు. సోమవారం ఉదయం 7గంటలకు మధిర క్యాంపు కార్యాలయం నుంచి హైద్రాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు.

# గుండె నొప్పితో హెడ్ కానిస్టేబుల్ మృతి





అక్షర విజేత సిద్దిపేట
యాదగిరి హెడ్ కానిస్టేబుల్ అకస్మాత్తుగా మృతి చెందినందుకు విచారం మరియు సంతాపం వ్యక్తం చేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.అధికారుల లంచనాలతో అంత్యక్రియలు.కుచన్ పల్లి యాదగిరి, హెడ్ కానిస్టేబుల్, వయస్సు 52 సంవత్సరాలు,1993 బ్యాచ్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తుండగా రాత్రి 11:30 గంటలకు గుండె నొప్పి (హార్ట్ ఎటాక్ రాగా) వెంటనే త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్ఐ భాస్కర్, పోలీస్ సిబ్బంది కలసి హుటా హుటినా సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు డాక్టర్ పరిశీలించి హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగిందని నిర్ధారించారు. మృతుడు యాదగిరికి భార్య, కొడుకు, కూతురు, సంతానం కలరు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి అకస్మాత్తుగా చనిపోయినందుకు సంతాపం వ్యక్తం చేసి పరామర్శించారు.డిపార్ట్మెంట్ తరపున రావలసిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు.పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఆర్మ్డ్ పోలీసులు గాలిలోనికి మూడు రౌండ్ల కాల్పులు జరిపి అధికారికంగా నివాళులర్పించారు.ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు, సిద్దిపేట ఏసీపీ మధు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, త్రీ టౌన్ ఎస్ఐ విజయ్ భాస్కర్, ఆర్ఎస్ఐ సాయి చరణ్, పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది యాదగిరి స్వస్థలం పొన్నాల గ్రామం, ఇంటికి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు, అంత్యక్రియల గురించి ప్రభుత్వం తరపున ? 20 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంత్యక్రియలలో త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది బ్యాచ్ మెంట్ పోలీసులు, హెడ్ కానిస్టేబుళ్లు, చిన్ననాటి మిత్రులు, పోలీస్ సిబ్బంది పొన్నాల గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల:18వ వార్డులో స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు మొదలుపెట్టిన టెంకాయల చంటి.





అక్షర విజేత గద్వాల జూన్ 30/గద్వాల పురపాలక సంఘం పరిధిలోని పాత హౌసింగ్ బోర్డ్ కాలనీ 18వ వార్డులో మన వార్డు - మన శుభ్రత - మన ఆరోగ్యం కార్యక్రమం ద్వారా స్వచ్ఛందంగా స్వయంగా సేవా కార్యక్రమాలు మొదలు పెట్టారు టెంకాయల చంటి. గత పది రోజుల క్రిందట కాలనీలో డ్రైనేజ్ పడిపోవడంతో సొంత ఖర్చులతో రిపేర్ చేయించడం జరిగింది. ఆదివారం రోజు ఉదయం 18 వ వార్డులో అపరిశుభ్రంగా ఉన్న చోట జెసిబి సహాయంతో టెంకాయలు చంటి సొంత ఖర్చులతో క్లీన్ చేయించారు. ముందు ముందు కూడా కాలనీలో సేవా కార్యక్రమాలు చేయడంలో ముందు ఉంటానని, ప్రతి ఆదివారం కాలనీవాసుల సహకారంతో కాలనీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమానికి శ్రీకారం చూస్తానని టెంకాయల చంటి తెలిపాడు. సొంత ఖర్చులతో 18 వ వార్డులో అపరిశుభ్రంగా ఉన్నచోట శుభ్రం చేయిస్తున్న టెంకాయల చంటి కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు... హ్యాట్సాఫ్ చంటి

# జూలై 1 నుంచి కొత్త చట్టాలు అమల్లోకి




అక్షర విజేత సిద్దిపేట
జూలై 1 నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 అమలులోకి రానున్నట్లు పేర్కొన్నారు. ఈ చట్టాల ద్వారా కేసుల దర్యాప్తులో వేగం, బాధితులకు సత్వర న్యాయం లభిస్తాయన్నారు. నూతన చట్టాలపై పోలీస్ అధికారులకు సిబ్బందికి నెల రోజులపాటు నూతన చట్టాలపై పూర్తి అవగాహన గురించి శిక్షణకార్యక్రమాలు.నిర్వహించడం జరిగిందన్నారు. ఇన్స్పెక్టర్లు కమలాకర్, శ్రీధర్, ముత్యం రాజు, జానకిరామ్ రెడ్డి, ఎస్ఐలు నరేందర్ రెడ్డి, అపూర్వరెడ్డి, చంద్రమోహన్, మధుకర్ రెడ్డి, పోలీస్ సిబ్బందికి అధికారులకు నూతన చట్టాల గురించి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. నూతన చట్టాల నిర్వహణతోపాటు, విచారణలో పాటించవలసిన నూతన విధానాలపై పోలిసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. అమల్లోకి రానున్న కొత్త చట్టాలు మనదేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనున్నాయని పేర్కొన్నారు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్ధవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.

భారత్ స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలస పాలన నాటి న్యాయచట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ, శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు ఇన్నేళ్లలో భారత న్యాయ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజాభద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు.పోలీస్ అధికారులు సిబ్బంది నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు




అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత

సోమవారం జూలై 1,2024

# విశ్వ విజేత భారత జట్టుకు వేముల మహేందర్ గౌడ్ అభినందనలు

అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:



టీ 20 క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ లో దక్షిణాఫ్రికాపై భారత జట్టు ఘన విజయం సాధించి..రోహిత్ సేన విశ్వ విజేతగా నిలవడం పట్ల బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 17 ఏళ్ల నిరీక్షణ తరువాత టీ 20 వరల్డ్ కప్ లో భారత్ విజయం తనకు సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ విజయాన్ని అందించేందుకు ఒత్తిడిని భరించి..ప్రశాంతంగా భారత జట్టు గెలుపు కొరకు కృషి చేసిన టీం సభ్యులందరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. టీం ఇండియా ప్రపంచ కప్ గెలవడం పట్ల దేశ ప్రజలకు, క్రికెట్ అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం రేపటి భవిష్యత్ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహాన్నందించడానికి ఉపయోగపడుతుందని ఆకాక్షించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అక్షర విజేత, రాయికల్:

రాయికల్ పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రాయికల్ పట్టణ కేంద్రంలోని ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం రోజు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నాగభుషణం, ఆనందరావు, బుచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాసాచారి, విద్యాసాగర్, జనార్ధన్, రాఘవులు, రాజేంద్ర ప్రసాద్, వెంకటేశ్వర్ రావులను వేదికపైకి ఆహ్వానించి, పాదాభివందనం చేసి పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తమతో పాటు చదువుకొని మృతి చెందిన తమ మిత్రులకు ఘనంగా నివాళి అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కడకుంట్ల జగదీశ్వర్, ఇందూరి గంగాధర్, బోగ రాము, వాసం దిలీప్, తాటిపాముల శేఖర్, సురతాని భాగ్యలక్ష్మి, వట్టిమల్ల కవిత , వాసాల శ్రీధర్, విరబత్తిని లక్ష్మణ్, పడాల తిరుపతి, వేల్పుల స్వామి యాదవ్, పారిపెల్లి శ్రావణ్, పవన్ కుమార్, తీగుల్ల రాంరెడ్డి, సుధాకర్, నరేందర్ రెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఎమ్మెల్యే సతీమణి రూపాదేవి సంతాప సభా కార్యక్రమం



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి అకాల మరణం చెందడంతో చొప్పదండి మండల కాట్నపల్లి ఎంపీటీసీ కట్టెకోల తారా లక్ష్మణ్ ఆద్వర్యంలో పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రూపాదేవి సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. రూపాదేవి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 100 మందికి అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు సంబోజీ సునీల్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ నీట్టు వేణు, కౌన్సిలర్ దండకిష్ణ కొత్తపల్లి నవీన్ , మాచర్ల దేవేందర్, అంబెద్కర్ మండల, టౌన్ అధ్యక్షుడు కదారి గంగరాజు, పెదెల్లిశ్రీనివాస్, ప్రభాకర్, అనిల్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# శాకాహార సమాజ నిర్మాణానికి పత్రీజీ చేస్తున్న కృషి అభినందనీయం...

## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:

ప్రజలకు ధ్యానం అందించడంతో పాటు శాకాహార సమాజ నిర్మాణానికి పత్రీజీ చేస్తున్న కృషి అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అది వారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో సింగరేణి వేడుకల మందిరంలో పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ మూవ్ మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ధ్యాన మహా సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, సభనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ధ్యానం అందించడంతో పాటు శాకాహార సమాజ నిర్మాణానికి పత్రీజీ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.
సామాన్య ప్రజల్లో అధ్యాత్మిక చైతన్యం వస్తే, భారతదేశం విశ్వ గురువు అవుతుందన్నారు. ఎంతోమంది గురువులు, మునులు, మహానుభావులు దేశానికి ఆధ్యాత్మికత అనే గొప్ప సంపదని ఇచ్చారని గుర్తుచేశారు. ధ్యానానికి మించిన సంపదలేదని, నిత్యం ధ్యానం మానసిక ప్రశాంతాత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు సోమవారం జూలై 1,2024

# డీఎస్ కు కన్నీటి వీడ్కోలు..

## డిఎస్ పార్థీవ దేహం వద్ద నివాళులర్పించిన సీఎం. మంత్రులు





అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

కాంగ్రెస్ దిగ్గజం తెలుగు రాష్ట్రాలకు సుపరిచిత నాయకుడైన డి శ్రీనివాస్ శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం మృతిచెందగా హైదరాబాద్లోని బంజర హిల్స్ స్వగ్రామంలో అభిమానుల చూడడానికి సాయంత్రం వరకు ఉంచి ఆయన పార్టివ దేహాన్ని నిజామాబాద్ కు తరలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్ అలీ షబ్బీర్ అలీ, వేచ్ హనుమంతరావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి డిఎస్ పార్టీవ దేహం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పక్కనే ఉన్న ఎంపీ అరవింద్, ఆయన సోదరడు సంజయ్ ను ఓదార్చరు. సీఎం రేవంత్ రెడ్డి డిఎస్ కుటుంబ సభ్యులను ఓదార్చి . డిఎస్ ఆత్మ శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. అనంతరం ప్రగతి నగరంలోని తన నివాసం నుంచి మొదలైన అంతిమయాత్ర నిజామాబాద్ బైపాస్ రోడ్ లోని ఫామ్ హౌస్ వరకు చేరుకుంది. పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భాజపా నాయకులు, అభిమానులు, తరలిరాగ డిఎస్ అంతిమయాత్ర కొనసాగింది. డిఎస్ అమర్ హై అంటూ కార్యకర్తల నినాదాల మధ్య అంతిమయాత్ర సాగింది. డి ఎస్ ఫామ్ హౌస్ లో ఆయన అంత్యక్రియలు జరిగాయి. అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. పోలీసులు మూడుసార్లు గాలిలో కాల్పులు జరుపగా డిఎస్ చితికి నిప్పు పెట్టారు. కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు బోరున విలపించారు. డీఎస్ శ్రీనివాస్ కు కన్నీటి వీడ్కోలు పలికారు .

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

## పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణ కేంద్రంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకొని చొప్పదండి పట్టణ 156 బూత్ పరిధిలో బూత్ అధ్యక్షులు చల్ల అనూష్ ఆధ్వర్యంలో యువకులు మొక్కలు నాటారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడం కోసం బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటాలని సూచించారు. మన పూర్వీకులు ఇంటి వద్ద, వ్యవసాయ క్షేత్రాల వద్ద చెట్లు నాటే వారని, కానీ ఇప్పుడున్న తరం వాళ్లు చెట్లు నాటకపోగా ఉన్న చెట్టును నరికి వేయడం కారాణంగానే వాతావరణంలో అనేక రకాల మార్పులు సంభవించి విపత్కర పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అప్పుడే కాలుష్యం లేనటువంటి మంచి వాతావరణం ఏర్పడానికి దోహదపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిల్ల శ్రావణ్, జీట్టా కుమార్, జాగిరీ రాజేందర్, ఆకాశ్ ,నిఖిల్ , రవి,మనోహర్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో భగవద్ధ్వజమే (కాషాయధ్వజం) గురువు

## ఆర్.ఎస్.ఎస్ జగిత్యాల జిల్లా సంఘచాలక్ డా:ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి



అక్షర విజేత, రాయికల్:

భారతదేశాన్ని విశ్వగురుస్థానంలో నిలపి పూర్వ వైభవము తీసుకరావడమే ఆర్.ఎస్.ఎస్ ధ్యేయమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇటిక్యాల ఆర్.ఎస్.ఎస్ శివాజీ శాఖ ఆధ్వర్యంలో గడి ఆవరణలో జరిగిన శ్రీ గురు పూజోత్సవ కార్యక్ర మమ్ములు ప్రధాన వక్తగా పాల్గొని మార్గదర్శనం చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సనాతన హిందూ సంస్కృతిలో గురువుకు విశిష్టమైన స్థానం ఉందని, హిందూ గురుపరంపర విశ్వానికి ఆదర్శమని, వ్యాస గురుపౌర్ణమి విశిష్టత ను తెలిపారు. సనాతన ధర్మానికి, త్యాగానికి, సమర్పణ భావానికి ప్రతీక అయిన భగవాధ్వజాన్ని ఆర్.ఎస్.ఎస్ గురువుగా స్వీకరించి ఆరాధిస్తుందని, ప్రపంచంలో ఏ సంస్థ కూడా వంద సంవత్సరాలు నిలబడలేదని, సంఘం 2025 దసరా పండగ నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని, సనాతన ధర్మ సిద్ధాంతం ఆధారంగా నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. ప్రస్తుతం భారత్ ఆర్థికాభివృద్ధి లో ప్రపంచంలో అతిపెద్ద 5వ ఆర్థిక వ్యవస్థ స్థానాకి మన భారతదేశం చేరుకున్నదని త్వరలో మూడవ స్థానంకు చేరుకుంటదాన్నారు.స్వామి వివేకానంద విశ్వ సర్వమత సమ్మేళనంలో సనాతన ధర్మ విశిష్టత ను,గురుపంరను, హైందవ జాతి శక్తి , భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటారని అన్నారు. ప్రపంచానికి మార్గదర్శన చేయడానికి ఆయా దేశాలు భారతదేశం వైపు చూస్తున్నయని ఇది మన దేశానికి గర్వకారణమని అన్నారు. మరోవైపు దేశంలో మతపరమైన కోణంలో ఓటు బ్యాంకు రాజకీయాలలో భాగంగా దేశంలో సనాతన హిందూ ధర్మ ఉనికికే హాని కలిగించే విధంగా, హిందూ ధార్మికుల సమూల వినాశనానికై కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయని, ఇది చాలా ప్రమాదకరమని హిందువులందరు కులాలకు, రాజకీయాలకు అతీతంగా తమ స్వీయ రక్షణకై తద్వారా సనాతన ధర్మరక్షణకై ఓటు బ్యాంకు గా మారాలని లేనిచో మనుగడకే ప్రమాదమని అన్నారు. ఇవన్ని హిందువుల అనైక్యత వలన జరుగుచున్న అనర్థాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ స్వామి యాదవ్, లక్ష్మీ నర్సయ్య, జితేందర్ రెడ్డి, లింబాద్రి గౌడ్, సత్యం గౌడ్, రాజరెడ్డి, రొట్టె శ్రీధర్, లవకుమార్, కనపర్తి శ్రీనివాస్హరికృష్ణ హరికృష్ణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన ఏఆర్ కానిస్టేబుల్ వేముల భాస్కర్





అక్షర విజేత సిద్దిపేట
ఆదివారం రోజు తన పుట్టినరోజు కార్యక్రమంలో వేముల భాస్కర్, ఏఆర్ కానిస్టేబుల్ సిద్దిపేట బాలసదనంలో ఉన్న అనాథ పిల్లలకు టెన్త్ క్లాస్ మరియు ఇంటర్మీడియట్ బుక్స్ నోట్ బుక్స్ ఉచితంగా అందజేసి మానవత్వాన్ని చాటారు. మరియు ఆదివారం రోజు తనే సొంతంగా వడ్డించి వారితో కలిసి భోజనాలు చేశారు. బాలసదనములో ఉన్న అనాధ పిల్లలు ఆనందం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలసదనం నిర్వాహకులు కానిస్టేబుల్ భాస్కర్ ను అభినందించారు.

## వేద స్కూల్లో బ్లూ కలర్ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట స్థానిక వేదా స్కూల్ లో 29 -6- 2024 అనగా శనివారము బ్లూ కలర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన విన్యాసములు ముద్దు ముద్దు మాటలతో వారు చెప్పిన మాటలు అందర్నీ అలరించాయి. విద్యార్థినే విద్యార్థులందరూ కూడా బ్లూ కలర్ దుస్తులు ధరించి ఆకర్షణయంగా కనిపించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప విద్యార్థుల ఉద్దేశించి తెలుపుతూ నీలము అనేది విశాలమైన దృక్పథానికి పునాది , సహృదయతకు ,దయకు ,స్నేహానికి ,ఐకమత్యానికి చిహ్నం అని తెలియజేశారు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి చిన్నారుల నిర్దేశించి చిన్నతనం నుండే స్నేహభావము అనేది జీవితంలో మంచి పునాదిని కలిగిస్తుందని మంచి స్నేహము అనేది తన స్నేహితునికి కష్టసుఖాల్లో వారికి అండగా ఉంటారు .అవసరమైతే ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధపడతారు ఇటువంటి కార్యక్రమాలు చిన్నారుల యొక్క సృజనాత్మక శక్తిని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తైయిషా ,పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్ ,ఇంచార్జి టీనా ,కోఆర్డినేటర్ జోసెఫ్ ,వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డిఎస్ కు నివాళ్లర్పించిన నగర మేయర్



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు ధర్మపూరి శ్రీనివాస్ బౌతిక కాయానికి ఆదివారం నగర మేయర్ దండు నీతు కిరణ్ నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ లో ధర్మపురి శ్రీనివాస్, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఎన్నో సేవలు అందించారని స్మరించుకున్నారు. తన రాజకీయ ప్రస్థానం శ్రీనన్న అడుగుజాడలో ప్రారంభమైనదని తెలిపారు. కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడిగా ఉండి ప్రజలకు సేవలు అందించిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారని ఆమె గుర్తు చేశారు. ఆయన అనారోగ్యం కారణంగా తుది శ్వాస విడిచారని ఆయన ఆత్మకు శాంతి చేకురాలని తెలిపారు.

# విద్యాభ్యాసనతో ఉన్నత స్థానాలలో నిలిచి సమాజానికి ఉపయోగపడాలి...

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)..





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకొని విద్యాభ్యాసనతో ఉన్నత స్థానాలలో నిలిచి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు ఆదివారం జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ దాసరి వేణు లతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఎంచుకొని విద్యాభ్యాసనతో సాధించి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని అన్నారు పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల ఉపాధ్యాయ బృందం పై ఉన్న నమ్మకంతో వారి తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మనకి ఉందని, వర్షాకాలం కావడంతో విష పురుగులు విష జ్వరాల బారిన పడకుండా కంటికి రెప్పలా పిల్లలను కాపాడుకోవాలని అన్నారు రేపటి తరాలు సన్మార్గంలో నడిచేలా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యత కలిగిన వృత్తి అని పాఠశాలలకు వచ్చే పిల్లలకు పాఠ్యాంశాలతో పాటు సమాజంపై అవగాహన కల్పించాలని అన్నారు నేటి పోటీ ప్రపంచంలో సమాజంతో పోటీ పడేలా పిల్లలను తయారు చేయాలని ఉపాధ్యాయులు తాము ప్రతినిత్యం నేర్చుకుంటూ విద్యార్థులకు నేర్పించాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడా ఇతర అన్ని రంగాలలో రాణించేలా వారిని సిద్ధం చేయాలని విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేస్తూ ఏకాగ్రతతో చదువుకునేలా తర్ఫీదు ఇవ్వాలని అన్నారు నేటి పోటీ పరీక్షలలో ఒక్క మార్కు తేడాతో మన ర్యాంక్ ఎంతో దూరానికి వెళుతుందని ఇష్టంతో పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని తెలిపారు పాఠశాల ఆవరణలో పరిశుభ్రతతో పాటు మొక్కలతో పచ్చదనాన్ని పెంపొందించి ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అందించేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు కనీసం ఒక మొక్కను దత్తత తీసుకొని సంరక్షించాలని మొక్కల ఎదుగుదలను గమనిస్తూ తమ జీవితంలో ప్రతిరోజు అభివృద్ధి చెందేలా ఆలోచించాలని తెలిపారు చెట్లు ప్రాణవాయువును అందించి ఏ విధంగా సమాజానికి ఉపయోగపడుతున్నాయో అదే విధంగా విద్యనభ్యసించి ఉన్నత స్థానాలలో నిలిచి సమాజానికి ఉపయోగపడేలా అభివృద్ధి చెందాలని అన్నారు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకుని సాధించేలా కృషి చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నా

## ఆర్థిక సాయం అందజేసిన ధర్మ సమాజ పార్టీ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ
నియోజకవర్గం మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో డి.ఎస్.పిమండల నాయకుడు, దోమకొండ రాజేశ్వర్ కి 15 రోజుల క్రితం గుండెపోటు రావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న డి.ఎస్.పి మోర్తాడ్ మండల నాయకులు, బాల్కొండ నియోజకవర్గం లోని వివిధ మండలలా డి.ఎస్.పి అధ్యక్షులు తిమ్మాపూర్ గ్రామానికి చెందిన దోమకొండ రాజేశ్వర్ గుండెపోటు రావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సమాజ్ పార్టీ తరఫున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కమ్మర్ పల్లి కైలాస్, వేల్పూర్ మహేష్, మోర్తాడ్ ఉమేష్, ఇందూర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

### ముఖ్యమంత్రికి మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి బహిరంగలేఖ



అక్షరవిజేత, పాపన్నపేట
మెదక్- మంబోజి పల్లి నిజాం చెక్కర కర్మాగారాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. మెదక్ ప్రాంత రైతులకు అతి ముఖ్యంగా అవసరమయ్యే నిజాం చెక్కర కర్మాగారము 14 మండలాల రైతులకు ఆపన్న హస్తముగా అలారారిందన్నారు. నిజాం షుగర్స్ ఈ సంవత్సరం ఆగస్టు నెల నుండి పనులు ప్రారంభించినట్లయితే, కనీసం 6 నెలల్లో పూర్తవుతాయని, వచ్చే సంవత్సరం నవంబర్ కల్లా సీజన్ ప్రారంభమవుతుందన్నారు. గతంలో మెదక్ చక్కెర కర్మాగారం సీజన్ లో నాలుగు లక్షల టన్నుల చెరుకును గానుగ ఆడించిన చరిత్ర ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుని నిజాం షుగర్ ఫ్యాక్టరీని తక్షణమే పునరుద్ధరించాలని శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఎంపీపీ చిలుక రవీందర్ కు ఘన సన్మానం



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన అధికారికంగా చివరి సర్వ సభ్య సమావేశం కావడంతో మండల పరిషత్ అధ్యక్షులు చిలక రవీందర్ ను ఎంపీడీవో కార్యాలయ అధికారులు సిబ్బంది ఘనంగా శాలువాలు కప్పి జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాలరావు తహసిల్దార్ జక్కని నరేందర్ ఎంపీటీసీ సభ్యులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు గా మల్లేశం గౌడ్ ఎన్నిక



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు గా మల్లేశం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులు గా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నా వంతు సేవ చేస్తానని, సేవకు ప్రతి రూపం లయన్స్ క్లబ్ అని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన కార్యక్రమాలను కొనసాగిస్తూ,నిరుపేదలకు అండగా ఉంటామని,విద్యార్థులకు,క్రీడాకారులకు బాసటగా నిలుస్తూ,హెల్త్ క్యాంపులు,అల్పాహార పంపిణీ,అన్నదాన, కార్యక్రమాలతో పాటు పాఠశాలలో,కాలేజీ లలో విద్యార్థులకు అవగాహన సదస్సులు,మొక్కలు నాటే కార్యక్రమాలు ఇంకా మరెన్నో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

7

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత
సోమవారం జూలై 1,2024
హైదరాబాద్

# ఓపిక ఉన్నంతవరకు కాదు ఊపిరి ఉన్నంతవరకు..!

### -కొండా దంపతులతోనే నిత్యం ప్రయాణం అంటున్న వేముల మహేందర్ గౌడ్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మహేందర్ గౌడ్ బిజెపిలో రాజకీయ అరంగేట్రం చేసి ఏబీవీపీలో జిల్లా స్థాయికి ఎదిగారు. విద్య నభ్యసిస్తూనే.. విద్యార్థి పరిషత్ లో వరంగల్ జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ..పూర్తి సమయ కార్యకర్తగా పనిచేస్తున్న సమయంలో..నాటి పీపుల్స్ ఆయనను టార్గెట్ చేశారు. అయినప్పటికీ జాతీయ భావాలు కలిగిన ఆయన నక్సలైట్ల బెదిరింపులకు భయపడలేదు. ఆ సమయంలో 2006 సంవత్సరంలో మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కొందరు నిరుద్యోగులైన మహేందర్ గౌడ్ మిత్రులు కలిసి ఒక ప్రైవేట్ పాఠశాలను నెలకొల్పగా..అట్టి ప్రైవేట్ పాఠశాలకు పర్మిషన్ రాకుండా చాలామంది కుట్రలు చేశారు. ఆ సమయంలో వరంగల్ జిల్లాకు చెందిన మినిస్టర్లు పొన్నాల లక్ష్మయ్య, రెడ్యా నాయక్ లను పర్మిషన్ కోసం వారిని కలిసినప్పటికీ ఫలితం లేకపోవడంతో..నాటి శాయంపేట జడ్పిటిసి చల్లా చక్రపాణి ద్వారా పాఠశాల అనుమతి కోసం వేముల మహేందర్ గౌడ్ కొండా మురళీధర్ రావును కలవడం జరిగింది. దాంతో ఆయన అప్పటి డీఈవో రమణ కుమార్ కు ఫోన్ చేయడంతో ఆ పాఠశాలకు అనుమతి వచ్చింది. దీంతో నిరుద్యోగులైన మహేందర్ గౌడ్ మిత్రులు కొండా మురళీధర్ రావు పార్టీలకతీతంగా చేస్తున్న సేవలను కొనియాడడంతో..అప్పటినుంచి వేముల మహేందర్ గౌడ్ కొండా మురళీధర్ రావు వీరాభిమానిగా మారారు. కాగా కొండా మురళీధర్ రావు 2014 సంవత్సరంలో కొండా యువసేనను భూపాలపల్లి నియోజకవర్గంలో బలోపితం చేయమని వేముల మహేందర్ గౌడ్ ను ఆదేశించడంతో..కొండా యువసేనను భూపాలపల్లి నియోజకవర్గంలో బలోపితం చేయడమే లక్ష్యంగా..నియోజకవర్గంలోని చిట్యాల, టేకుమట్ల, రేగొండ, మొగుళ్ళపల్లి, గణపురం, భూపాలపల్లి, శాయంపేట మండలాల్లో కొండా యువసేన గ్రామాల కమిటీలను వేయడంతోపాటు మండల కమిటీలు వేసి కొండా యువసేనను భూపాలపల్లి నియోజకవర్గంలో మహేందర్ గౌడ్ పటిష్టం చేశాడు. అలాగే కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు 2018లో భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచిన గండ్ర వెంకట రమణారెడ్డిని గెలిపించడంలో కొండా యువసేన కీలక పాత్ర పోషించడానికి మహేంద్ర గౌడ్ కీలక పాత్ర పోషించారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో గండ్ర వెంకటరమణ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరి..బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న వేముల మహేందర్ గౌడ్ ను చాలా ఇబ్బందులకు గురిచేసిన వెరవకుండా కొండా దంపతుల ధైర్యంతో కొండా యువసేనలోనే కొనసాగాడు. ఇటీవల 2023లో కొండా దంపతుల ఆదేశాల మేరకు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన గండ్ర సత్యనారాయణ రావు గెలుపులో కొండా యువసేన కీలకంగా వ్యవహరించి భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయడం జరిగింది. అలాంటి యువ నాయకులను గుర్తించి వారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కొండా యువసేన అభిమానులు, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కొండా దంపతులను కోరుతున్నారు. ఈ సందర్భంగా వేముల మహేందర్ గౌడ్ ను విలేకరులు సంప్రదించగా..పదవులు ముఖ్యం కాదు..కొండా దంపతుల అభిమానమే ముఖ్యమని.. ఓపిక ఉన్నంతవరకు కాదు..నా ఊపిరి ఉన్నంత వరకు కొండా దంపతులతోనే నిత్యం నా ప్రయాణం అని, వారి అభిమానిగానే బ్రతకడం నా అదృష్టంగా భావిస్తున్నానని మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు.

# డిఎస్ కు శ్రద్ధాంజలి ఘటించిన ఎంఐఎం నాయకుడు మునవర్ అలీ




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ పార్థివా దేహనికి ఆదివారం ఎంఐఎం నాయకుడు ముహ్మద్ మునవర్ అలీ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి డిఎస్ లేని లోటు తనను కలచి వేసిందని, ఆయన ఆత్మకు శాంతి చేకురాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాడా సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట సయ్యద్ మూజీబ్, షేక్ అరిఫ్, రఫిక్ ఖూరేషి, సాలం చౌష్, సోహేల్ చౌష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిరత్న జాతీయ పురస్కారం అందుకున్న రామకోటి రామరాజు

**25సంవత్సరాల నిర్వీరామ కృషి, పట్టుదలనే కారణం**

**రామకోటి సంస్థను స్థాపించి లక్షల మంది భక్తులను తయారుచేసిన ఘనత**

**400కోట్ల రామ నామాలను లిఖింపజేసి 1000కోట్లకు శ్రీకారం చుట్టడం.**

**చదువు రాని వారితో సైతం కోటి రామ నామాలు లిఖింపజేసిన ఘనత**

**కోటి రామనామాలు లిఖించిన భక్తులను సన్మానించిన ఘనత**

**భద్రాచల దేవస్థానమే మరో భక్త రామదాసుగా కీర్తించిన ఘనత**

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాలలో లిఖిస్తున్న రామకోటి.**

**ఆర్థిక పరిస్థితులు ఎన్ని ఎదురైనా అద్దె ఇంట్లో ఉన్న రామనామమే శరణం అన్నాడు.**




అక్షర విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన అపర రామ భక్తుడు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కి ఆదివారం నాడు కరీంనగర్ లో తెలుగు వెలుగు జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ వారు భక్తిరత్న మహానంది జాతీయ పురస్కారాన్ని సన్మాన పత్రాన్ని అధ్యక్షులు పోలోజు రాజకుమార్, ముఖ్య అతిథి సదానందం  చేతుల మీదుగా సన్మానించి అందజేశారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర నుండి ప్రతిభావంతులకు అందజేయగా మన తెలంగాణ ప్రాంతం నుండి భక్తి రంగం విశేష సేవలు అందించి ప్రతి రోజు లక్షల మందికి భక్తులచే గత 25 సంవత్సరాల నుండి 400కోట్ల లిఖిత రామ నామాలను పూర్తి చేయించి 1000కోట్లకు శ్రీకారం చుట్టడం అయన ఆధ్యాత్మిక , కృషి, పట్టుదలను గ్రహించి భక్తిరత్న మహానంది జాతీయ పురస్కారాన్ని రామకోటి రామరాజకు అందజేయడం విశేషం. గత పాతిక ఏండ్ల నుండి యజ్ఞ, యాగాలు, సీతారాముల కళ్యాణలు, పలుమార్లు ఘనంగా నిర్వహించి, భక్తులకు భక్తి మార్గాన్ని చూపిస్తున్న రామకోటి రామరాజును భద్రాచలం దేవస్థానమే మరో భక్త రామదాసు కీర్తించి పలు సార్లు ఘనంగా సన్మానించారు. అన్ని దేవాలయాలు రామకోటి రామరాజు భక్తిని కీర్తించాయి.భద్రాచలం సీతారాముల కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ సంస్థకు ఇవ్వని గోటి తలంబ్రాల కార్యక్రమం రామకోటి సంస్థకు ఇవ్వడం తద్వారా లక్షల మంది భక్తులచే 150కిలోల గోటి తలంబ్రాలు ఓలిపించి తిరిగి సీతారాముల కల్యాణనికి అందించిన ఘనత రామకోటి సొంతం. అలాగే కళ్యాణ అనంతరం ముత్యాల తలంబ్రాలు ఏ సంస్థకు ఇవ్వని 100కిలోలు రామకోటి రామరాజుకు అందజేషి ఘనంగా సన్మానించిన ఘనత రామకోటి రామరాజుకే సొంతం.

# మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా దానంపల్లి సుజాత

### కాంగ్రెస్ పార్టీ తెలంగాణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా నియామక పత్రం



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా కొన్యాల గ్రామానికి చెందిన దానంపల్లి సుజాత ముదిరాజ్ ని అధిష్టానం నీయమించింది. ఆదివారం నాడు హైదరాబాద్ లోని గాంధీ భవన్ లొ ఇట్టి నీయామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదుగా అందజేశారు. తన మీద నమ్మకంతొ మెదక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలి భాధ్యతను అప్పగించిన అధిష్ఠానాననికి  సుజాత కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకుడు మాజి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు సుజాతకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు శేష సాయి రెడ్డి, నర్సాపూర్ మండల ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, హత్నూర మండల అధ్యక్షులు కర్రే కృష్ణ, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, పల్వనూర్ సర్పంచ్ ఆంజనేయులు, మండల నాయకులు సత్యం, వెంకటేశం, సాధిక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, సందీప్, రాము, ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్ మరణం తీరని లోటు -సీఎం రేవంత్ రెడ్డి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ మరణం తీరని లోటు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ లో డీఎస్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన డీ.శ్రీనివాస్ ఉమ్మడి రాష్ట్రంలో కీలక నేతగా కొనసాగారని గుర్తు చేశారు. విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి డీఎస్ అని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటులోనూ డీ.శ్రీనివాస్ కీలకపాత్ర పోషించారని, ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వపరంగా అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందన్నారు. డీఎస్ గౌరవం ఇనుమడించేలా, ఆయనను ప్రజలు, అభిమానులు ఎల్లవేళలా గుర్తుంచుకునేలా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డీ.శ్రీనివాస్ కుటుంబ సభ్యులను సచివాలయానికి పిలిపించుకుని, వారితో చర్చించిన మీదట డీఎస్ జ్ఞాపకార్థం ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. డీఎస్ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని అన్నారు.

# పొంగుతున్న డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం చేయాలి ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డి




అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లెలగూడ పరిధిలోని ఆర్.సి.ఐ రోడ్డు నందు వారు వెళు న్న క్రమంలో సర్వీస్ రోడ్డు నందు పొంగుతున్న డ్రైనేజీ ని చూసి ఆకస్మికంగా ఆగి అందుకు గల కారణాన్ని హుటా హుటిన మీర్ పేట్ కార్పొరేషన్ డి.ఈ.ఈ వెంకన్న ఫోన్లో సంప్రదించి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని ఆదేశించిన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రరెడ్డి వారి వెంట ఉన్న మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ శ్రీ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ రేఖా లక్ష్మణ్ ముదిరాజ్, మరియు మీర్ పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్  పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి.

# ప్రయివేట్ కార్పో రెట్ విద్యా సంస్థల్లో జర్నలిస్ట్ పిల్లలకు ఉచిత విద్య


PROCEEDINGS OF THE DIST.EDUCATIONAL(FAC) OFFICER:: JOGULAMBA GADWAL

Dated 29.06.2024

Rc.No A3/469/2023-24

Sub: School Education- Jogulamba Gadwal- Representation of the Journalist Association Jogulamba Gadwal district for providing fee concession in private schools to those who are having accreditation card- Reg.

Ref: Representation of Jogulamba Gadwal Distict Journalist Association 29.06.2024

&&&

In the reference read above, the Jogulamba Gadwal Journalist Association has represented that, their children are studying in private schools in various schools and requested to the District Educational officer, Jogulamba Gadwal to provide free Education to the journalist children for the year 2024-25.

Keeping in view of the above, basing on representation it is decided to provide total free Education to one child and 50 % fee concession to the second child with coordination of the private schools Managements.

Hence, all the correspondents in Jogulamba Gadwal District are requested to provide free education to the Journalist children those who are having accreditation cards issued by the Hon'ble Collector, Jogulamba Gadwal district for the year 2024-25.

Dist. Educational officer(FAC)
Jogulamba Gadwal

To
The Individuals
All the correspondents of Private schools in the Dist.
Copy to all the Mandal Educational officers in the Dist.

అక్షర విజేత గద్వాల బ్యూరో జూన్ 30/జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ ఆదేశాలతో వెంటనే సర్క్యులర్ జారి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారిణి ఇందిరా... కలిసిన రోజే సర్క్యులర్ జారి చేయించిన జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపిన “డిస్ట్రిక్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ కో ఆపరేటివ్ సొసైటీ” జర్నలిస్టులు..

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## తాండూరు డివిజన్లోని అన్ని మండలాల పరిధిలో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ యం. శ్రీనివాసరావు, ఆర్డీఓ




అక్షర విజేత, తాండూరు
వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రదీప్ జైన్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం తాండూర్ ఆర్డీఓ కార్యాలయంలో డివిజన్ సాయి ప్రజావాణి కార్యక్రమం గలదు. అన్ని మండలాల ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం జరుగును. ప్రతి సోమవారం ఇట్టి ప్రజావాణి కార్యక్రమాలు ఇకనుండి యధావిధిగా జరుగును. కావున తాండూరు డివిజన్లోని ప్రజలు ఇట్టి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరు. డివిజన్ స్థాయి అధికారులు ఆర్డీవో కార్యాలయంలో పాల్గొనాలి. మండల స్థాయి అన్ని శాఖల అధికారులు మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలి. గైర్హాజరైన అధికారులపై తగు చర్యలు తీసుకోబడును.
సమయం: ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులు స్వీకరణ జరుగుతుందని నియోజకవర్గ ప్రజలు తమ ఫిర్యాదులను చెయ్యవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని. తాండూర్ ఆర్డీఓ యం, శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు

## నేడు రాజ్ భవన్ ముట్టడిని విజయవంతం చేయండి



అక్షర విజేత, మోర్తాడ్ : నీట్ ఎన్టిఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 1న హైదరాబాదులో జరిగే రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థి సంఘుల ఐక్యవేదిక ప్రకటించింది. ఆదివారం నగరంలోని ఎన్.ఆర్ భవన్ కోటగల్లి కార్యాలయంలో ఎన్.ఎస్.యు.ఐ, ఎస్.ఎఫ్.ఐ, ఏ.ఐ.ఎస్.ఎఫ్, పిడిఎస్యు, ఏఐపిఎస్యు,ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, ఏ.ఐ.పిఎ.స్.యు, జిల్లా కార్యదర్శి బోద అనిల్ లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, నిజామాబాద్ జిల్లా నుంచి రేపు నిర్వహించే రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నీట్ విద్యార్థులు, తల్లితండ్రులు, మేధావి వర్గం పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా నీట్ ప్రశ్నాపత్రాలు లీక్ అయిన విషయంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా, కేవలం నామమాత్రంగా సిబిఐ విచారణ అంటూ ఇద్దరినీ అరెస్ట్ చేసి తమ పని పూర్తయింది అన్నట్లు చేతులు దులుపుకోవడం విడ్డూరమన్నారు. నీట్ పరీక్ష పత్రాల లిక్ విషయంలో పెద్ద మాఫియా దాగి ఉందని అందుకోసమే కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దోషులను బయటపడనివ్వకుండా కాపాడుతుందన్నారు.సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జితో కమిటీ వేసి పూర్తిస్థాయిలో దోషులను శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దీనితోపాటు నీట్, ఎన్. టి .ఏ , రద్దుచేసి పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని, వచ్చే సంవత్సరం నుండి రాష్ట్రాలకే స్వయం ప్రతిపత్తి విధానాన్ని కల్పించాలన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం,ప్రధానిమోడీ స్పందించి నీట్, ఎన్ .టి .ఏ. మీద చర్చ పెట్టాల్సిందిగా, దోషులకు శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే కేంద్ర మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అశుర్, జిల్లా నాయకులు మహిపాల్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అశుర్, జిల్లా నాయకులు మహిపాల్, అనిల్, నిఖిల్, గంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయ నేతకు అశ్రు నివాళి

- జనసంద్రంగా మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ అంతిమయాత్ర
- నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- పర్యవేక్షించిన కలెక్టర్, డీఐజీ, సీపీ
- శ్రద్ధాంజలి ఘటించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంతో జన హృదయ నేతగా పేరొందిన మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ కు అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్డులో మాజి మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు డీ.శ్రీనివాస్ కుటుంబీకులకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతినగర్ లోని డీ.శ్రీనివాస్ నివాస గృహం నుండి బైపాస్ రోడ్డులోని వ్యవసాయ క్షేత్రం వరకు అశేష జనవాహిని అంతిమ యాత్రలో పాల్గొని డీఎస్ కు అశ్రు నివాళులర్పించారు. హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ నుండి కాన్వాయ్ లో రోడ్డు మార్గం గుండా ప్రగతినగర్ లోని డీ.శ్రీనివాస్ నివాసానికి చేరుకుని పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, రాకేష్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ, శాసన మండలి సభ్యులు జీవన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, నగర మేయర్ నీతూ కిరణ్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, అధికారులు, అనధికార ప్రముఖులు, ఆయా పార్టీల నాయకులు డీ.శ్రీనివాస్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డీఐజీ సుధీర్ బాబు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఇతర ఉన్నతాధికారులు అంత్యక్రియల్లో పాల్గొని డీఎస్ పార్థీవదేహం పై పుష్పగుచ్చాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. డీఎస్ కుటుంబ సభ్యులైన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, మాజీ మేయర్ డీ.సంజయ్ తదితరులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు పరామర్శించి సంతాపం తెలియజేశారు. కాగా, డీ.శ్రీనివాస్ అంతిమ యాత్రలో వేలాది మంది అభిమానులు పాల్గొనడంతో రహదారి జనసంద్రంగా మారింది. డీ.శ్రీనివాస్ అమర్ హై...శీనన్న అమర్ హై నినాదాలు హోరెత్తాయి. వేలాదిమంది అంతిమ యాత్రలో పాల్గొని జన హృదయ నేతకు కన్నీటి వీడ్కోలు పలికారు. బైపాస్ రోడ్డులోని వ్యవసాయ క్షేత్రం వద్ద డీ.శ్రీనివాస్ మృతదేహానికి అధికార లాంఛనాలతో నివాళులర్పించారు. పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి శ్రద్ధాంజలి ఘటించారు. అంత్యక్రియల్లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు,ఇతర ప్రజాప్రతినిధులు పరామర్శించి సంతాపం తెలియజేశారు. కాగా, డీ.శ్రీనివాస్ అంతిమ యాత్రలో వేలాది మంది అభిమానులు పాల్గొనడంతో రహదారి జనసంద్రంగా మారింది. డీ.శ్రీనివాస్ అమర్ హై...శీనన్న అమర్ హై నినాదాలు హోరెత్తాయి. వేలాదిమంది అంతిమ యాత్రలో పాల్గొని జన హృదయ నేతకు కన్నీటి వీడ్కోలు పలికారు. బైపాస్ రోడ్డులోని వ్యవసాయ క్షేత్రం వద్ద డీ.శ్రీనివాస్ మృతదేహానికి అధికార లాంఛనాలతో నివాళులర్పించారు. పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి శ్రద్ధాంజలి ఘటించారు. అంత్యక్రియల్లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వేల సంఖ్యలో అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ సీజన్ ప్రారంభమై పనులు ముమ్మరంగా నడుస్తున్నందున రైతు భరోసా నిధులు తక్షణం విడుదల చేయాలి ఎంపీపీ చిలుక రవీందర్





అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమావేశ మందిరంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ చిలుక రవీందర్ మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమై రైతులు పెట్టుబడులకు ఇబ్బందులు పడుతున్నందున రైతు భరోసా విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీఎం కిసాన్ ఈ కేవైసీ సంపూర్ణంగా చేయించాలని, రైతు బీమా 100% లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రజాప్రతినిధుల సహకారాన్ని అవసరమైతే తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఎంపీటీసీ ఫారం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో డాక్టర్లు నియమిత సమయం ప్రకారం ఉండేలా చూడాలని రాగంపేట ఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటు పలువురు సభ్యులు డిమాండ్ చేశారు.రాగంపేట శివారులో నూతన విద్యుత్ సబ్స్టేషన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, రాగంపేట రేవెల్లె ఫీడర్లు సబ్స్టేషన్ నుంచి దూరంగా ఉన్నందున విద్యుత్ సరఫరాయాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అందుచేత సబ్స్టేషన్ మంజూరికి చర్యలు తీసుకున్నట్లయితే స్థలం చూపించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.రాగంపేట గ్రామానికి చెందిన ఇంకుడు గుంతలు లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఐ హెచ్ హెచ్ ఎల్ బిల్లులు వచ్చే విధంగా చూడాలని రాగంపేట ఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి చాకుంట ఎంపీటీసీ సభ్యురాలు గోపు మంగమ్మ ప్రశ్నించారు.చాకుంటా వైకుంఠధామానికి విద్యుత్ శాఖకు డెవలప్మెంట్ చార్జీలు చెల్లించినప్పటికీ ట్రాన్స్ఫార్మర్ బిగించి విద్యుత్ సరఫరా ఎందుకు చేయడం లేదని చాకుంటా ఎంపీటీసీ సభ్యురాలు గోపు మంగమ్మ ప్రశ్నించారు. రుక్మాపూర్ గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే రోడ్డును ఉపాధి హామీ అధికారులు అభివృద్ధి చేయకపోవడం పట్ల ఎంపీపీ చిలక రవీందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్నకొండ గోపాలరావుపేట రోడ్డుకు నిధులు మంజూరైనప్పటికి కాంట్రాక్టర్ ఎందుకు పనులు ప్రారంభించడం లేదని 15 రోజుల్లో పనులు ప్రారంభించక పోతే ఆందోళన కార్యక్రమాలు తప్పవని రాగంపేట ఎంపీటీసీ సభ్యులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో ఆఫీసు అధికారులు సిబ్బంది అధికారికంగా ఎంపీపీ ఆధ్వర్యంలో జరిగేచివరిసర్వసభ్య సమావేశం అయినందున మండల పరిషత్ అధ్యక్షునికి మరియు ఎంపీటీసీ సభ్యులక సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాలరావు తహసిల్దార్ జక్కని నరేందర్ ఎంపీటీసీ సభ్యులు గొల్ల సునంద తోట కోటేష్ కూకట్ల తిరుపతి కట్టెకోల తారఎంపీ ఓ రాజగోపాల్ రెడ్డి కార్యాలయ సూపర్డెంట్ శ్రావణ్ కుమార్ రావు పంచాయతీరాజ్ ఏఈ సముద్రాల విజయసారథి వ్యవసాయ అధికారి వంశీకృష్ణ విద్యుత్ నీటిపారుదల ఉపాధి హామీ, ఐకెపి సహాయ ప్రాజెక్టు అధికారి నర్మదా ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, మండల విద్యాధికారి వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
సోమవారం జూలై 1,2024
హైదరాబాద్




## డిఎస్ కు ఘన నివాళులర్పించిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు



అక్షర విజేత, మోర్తాడు : కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షులు డి. శ్రీనివాస్ అకాల మరణం చెందడంతో, జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఆదివారం పార్థివ దేహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్కన్న మోహన్, మాజీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ నాయకులు రూయ్యడి రాజేశ్వర్, మోర్తాడ్ మండల బిజెపి అధ్యక్షులు పుప్పల నరేష్, కుంట శ్రీనివాస్, పాలెం ఖయ్యూం, నోముల ముత్యంరెడ్డి, తీగల రమేష్ రెడ్డి, కస్పా లక్ష్మీనారాయణ, భోగ దేవేందర్,సంఘం అనిల్, పలువురు నాయకులు పార్థివ దేహాన్ని తిలకించి, పుష్పగుచ్చాలు పార్థివ దేవం పై పెట్టి, కన్నీటి వీడ్కోలు తో డిఎస్ అంతక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. మాజీ పీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవ చేసిన ఏకైక నేతని వారు కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం అందించాలని వారు కోరారు.

## రమావత్ నామ నాయక్ మృతి బాధాకర



అక్షరవిజేత, దేవరకొండ

నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

పెద్దఅడిశర్లపల్లి మండలం చింతల్ తండా మాజీ సర్పంచ్ తండ్రి రమావత్ నామ నాయక్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం చింతల్ తండాలో నామ నాయక్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం చింతల్ తండాలో నామ నాయక్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నామ నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.నామ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మునగాల అంజి రెడ్డి, రేటినేని ముత్యపు రావు, మదా సుధాకర్ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్,రవి,శ్రీను, తదితరులు ఉన్నారు.

పలువురు అభినందించారు. చింతల్ తండాలో నామ నాయక్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నామ నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.నామ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మునగాల అంజి రెడ్డి, రేటినేని ముత్యపు రావు, మదా సుధాకర్ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్,రవి,శ్రీను, తదితరులు ఉన్నారు.పలువురు అభినందించారు.

## ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం..

### శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

42 సంవత్సరాల సుదీర్ఘ కెరియర్ అనంతరం పదవి విరమణ పొందుతున్న ఎస్.ఐ. రాజబాబు ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రభాకర్ రావు

ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ 1983 లో పోలీసు శాఖలో ఎ.ఆర్ పోలీసు కానిస్టేబుల్ నియామకమై, గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో కూంబింగ్ వివిధ రకాల అపరేషన్స్ నిర్వహించడం జరిగింది తనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందారని అందుకోవడం జరిగింది. సర్వీస్ మొత్తంలో ఎ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ 1990 లో సివిల్ కానిస్టేబుల్ గా కన్వర్షన్ తీసుకొని,2010లో హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొంది,2014 ఏఎస్ఐ గా ప్రమోషన్ పొంది, అనంతరం 2018 లో సబ్-ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారని అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున మీకు, మీ కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం విజయ శంకర్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వైదులను నియమించాలి.

### మంత్రి సీతక్క సీపీఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో ప్రజలకు పూర్తి స్థాయిలో వైదు లను నియమించాలని ఈ రోజు జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో సీపీఎం పార్టీ ఆధ్యర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పెద్ద ఆసుపత్రి ఉన్నప్పటి ఆ ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి వాస్తు ఉంటారు కానీ ఆ ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడం వలన రోగులను మంచిర్యాల కరీంనగర్ తదితర ప్రాంతాలకు రిఫర్ చేస్తున్నారు అంతే కాకుండా లక్షల రూపాయల పరికరాలు ఆసుపత్రిలో వచ్చి ఉన్న కూడా వాటిని అపరెట్ చేసే టెక్నీషియన్ లు లేక అవి తుప్పు పడిపోతున్నాయి ఏదైన అత్యవసర పరిస్థితులలో ఆక్సిడెంట్ అవుతే సంబంధిత రోగి గాయాన్ని గుర్తించాలంటే స్కానింగ్ అనేది అవసరం పడుతుంది ఆ స్కానింగ్ ను ప్రవేట్ ఆసుపత్రిలో వెళ్లి తీయాలంటే వేల రూపాయలు ఖర్చు పెట్టే స్తోమత లేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు కావున జిల్లా ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ ను ప్రారంభించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఎం జిల్లా నాయకులు రాజేందర్ అన్నారు

## పోడు రైతుల సమస్యలను పరిష్కరించండి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని ఆదర్శనగర్, ఆర్ఆర్ఓ క్యాంపులో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ఈస్గాం విలేజ్ నం. 12 లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాగజ్ నగర్ పట్టణంలో అర్బన్ వాటర్ సప్లై స్కీంను సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబుతో కలిసి ఇంఛార్జి మంత్రి సితక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోడు భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

## డిఎస్ కు నివాళ్లలర్పించిన ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : మాజీ రాజ్యసభ సభ్యుడు టి పి సి సి మాజీ.అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ శనివారం అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం నిజామాబాద్ నగంలోని డిఎస్ నివాసంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి పి. రామకృష్ణ, పి.డి.ఎస్.యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, పివైఎల్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అనిస్, డాక్టర్ సత్యనారాయణలు డి. శ్రీనివాస్ పార్టీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

## మండల సర్వసభ్య సమావేశం.

### అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలి గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలి



అక్షర విజేత బనగానపల్లె,

నంద్యాల జిల్లాబనగానపల్లె పట్టణం లోని మండల పరిషత్ భవనంలో జరిగిన మండల సర్వసభ్యసమావేశంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు , భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.బనగానపల్లె మండల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహణ నిర్వహించారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు ఇకనైనా తమ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిక జారీ చేశారు.గ్రామాల్లో తక్షణం త్రాగునీరు , డ్రైనేజీ సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



అక్షర విజేత:చిగురుమామిడి:

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో ఆప్టికల్ జోన్ కరీంనగర్ ఆప్టికల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తాజా మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ ప్రారంభించారు . చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో ఆప్టికల్ జోన్ కరీంనగర్ ఆప్టికల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తాజా మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ ప్రారంభించారు .ఈ సందర్భంగా కంటి వైద్యులు గ్రామంలోని దాదాపు 50 మందికి పైగా కంటి పరీక్షలను నిర్వహించారు. పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.గ్రామంలో వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందని కంటి డాక్టర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్ప%శీ%చ్ శ్రీమూర్తి రమేష్ తో పాటు యువకులు శ్రీకాంత్, వేణు, వరుణ్, తిరుపతి, లడ్డు, అజయ్,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తాజా మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ ప్రారంభించారు . ఈ సందర్భంగా కంటి వైద్యులు గ్రామంలోని దాదాపు 50 మందికి పైగా కంటి పరీక్షలను నిర్వహించారు. పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.గ్రామంలో వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందని కంటి డాక్టర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్ప%శీ%చ్ శ్రీమూర్తి రమేష్ తో పాటు యువకులు శ్రీకాంత్, వేణు, వరుణ్, తిరుపతి, లడ్డు, అజయ్,తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS

విజేత

సోమవారం జూలై 1,2024

హైదరాబాద

# మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



అక్షర విజేత /పరకాల ప్రతినిధి

హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గానికి ఒక గుర్తింపు వచ్చేలా శనివారం ముఖ్యమంత్రి పర్యటన సాగినదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడానికి వరంగల్ కు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని టెక్స్ టైల్ పార్కును కూడా సందర్శించాలని కోరిన వెంటనే అంగీకరించి టెక్స్టైల్ పార్కు ను సందర్శించి పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్ట్ యాజమాన్యాన్ని ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అదేవిధంగా పార్క్ లో ఎంతమంది రైతులు భూమిని కోల్పోయారు, దానికి అనుగుణంగా నష్టపరిహారం అందనివారు ఎవరైనా ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు నష్టపరిహారం అందనివారికి వెంటనే పరిహారం అందేల చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాలతో టెక్స్టైల్ పార్కు మునిగిపోయిందని వివరించగా అలాంటి సమస్య మల్లి తలెత్తకుండా అందులోనే సుమారు 5 ఎకరాల నుండి 10 ఎకరాల భూమిని పాండ్ నిర్మించుటకు కేటాయించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండాలంటే వరదలతో వచ్చే నీరు వృథా కాకుండా పాండా నిర్మిస్తే అటు రైతులకు, ఇటు టెక్స్టైల్ పార్కుకు ఉపయోగ పడేలా ఉంటుందని అందుకుపూర్తి అంచనా విలువ సంబందిత అధికారులకు అందజేయాలని సూచించారు. వస్త్ర పరిశ్రమలకు భూములు ఇచ్చిన రైతులకు ఇళ్ల స్థలాలు వెంటనే పంపిణీ చేయాలని. భూ నిర్వాసితులకు 5లక్షల రూపాయల చొప్పున వెచ్చించి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అన్ని వసతులు కల్పించాలని.ఇళ్ల స్థలాల ప్రాంతాన్ని అభివృద్ధి చేసి విద్యుత్, తాగునీరు, రోడ్లు ,డ్రైనేజీ తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలని టెక్స్టైల్ పార్కు ప్రాంతం ఒక మోడల్ గ్రామంగా తీర్చదిద్ది అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి, పట్టణ వాతావరణాన్ని కల్పించేలా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు.

యువతకు ఉపాధి అవకాశాలను పెంచేందుకు కొత్తగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి, పార్కు కోసం భూములు ఇచ్చిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కంపెనీ యజమాన్యానికి తాను హామీ ఇచ్చానని అన్నారు. స్థానికులకే 80 శాతము ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరానని అన్నారు. టెక్స్టైల్ పార్క్ అభివృద్ధికి సంబంధించిన పూర్తి వివరాలతో అధికారులు నివేదికను సిద్ధం చేయాలని, అవసరమైన నిధులు మంజూరు చేసి సహకరిస్తానని ముఖ్యమంత్రి అన్నారని పత్రిక ముఖంగా నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు

# ఎలక్ట్రానిక్స్ అగ్రికల్చర్ లో పీ.హెచ్.డీ పట్టా పొందిన బొమ్మనపల్లి వాసి



అక్షర విజేత:చిగురుమామిడి

చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కొంకట అనూష ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అగ్రికల్చర్ లో పీ.హెచ్.డీ పట్టా పొందారు.ప్రస్తుతం ఆమె అదిలాబాద్ జిల్లా టిడబ్ల్యూడిసి లో డిగ్రీ అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు.అనూష తండ్రి రాజయ్య సింగరేణిలో ఫోర్ మెన్ గా పనిచేస్తున్నారు.తండ్రి రాజయ్య, తల్లి రమ,భర్త నరేష్ లా ప్రోత్సాహంతో పిహెచ్ డి కొనసాగించారు.చదువు పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నిజం కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సివి రంజని చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు.డిగ్రీలో గోల్డ్ మెడల్ అందుకున్నారు.ప్రొఫెసర్ రంజని అనుషను అభినందించారు. చిన్న వయసులోనే అధ్యాపకురాలుగా ఉద్యోగం సంపాదించడం,ఉస్మానియా యూనివర్సిటీలో పీ.హెచ్.డి డాక్టరేట్ పట్టా పొందడం పట్ల సహచర అధ్యాపకులు,ఉద్యోగ సంఘాల నాయకులుపలువురు అభినందించారు.

# జర్నలిస్టుల పిల్లలకు విద్యలో 50 శాతం రాయితీ ఇవ్వాలి- ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్



అక్షర విజేత బనగానపల్లె,

జర్నలిస్టుల పిల్లలకు విద్యలో 50% రాయితీ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్గ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ జి మద్దయ్య యాదవ్ డిమాండ్ చేశారు ఆదివారం పాణ్యం లోని ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ కర్నూలు జిల్లా కన్వీనర్ కే. నాగేంద్ర, నంద్యాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎ.జగన్మోహన్, పాణ్యం నియోజకవర్గం- ప్రధాన కార్యదర్శి సుజాత బనగానపల్లె నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎం రామచంద్రారెడ్డి లో హాజరయ్యారు . నియోజకవర్గ గౌరవ అధ్యక్షులుగా ఆంధ్రప్రభ విలేకరి వై. రంగస్వామి, అధ్యక్షులుగా ప్రజాశక్తి విలేకరి సి. రమేష్ ,ఉపాధ్యక్షులుగా విశాలాంధ్ర విలేఖరి బి శ్రీనివాసులు ,ప్రధాన కార్యదర్శిగా గడివేముల మనం విలేకరి జి .ప్రసాద్, కార్యదర్శిగా గడివేముల ఆంధ్ర అక్షర విలేకరి రసూల్ సాహెబ్, ట్రెజరర్ గా సస్య టీవీ రిపోర్టర్ నబి హుస్సేన్, కార్యవర్గ సభ్యులుగా గడివేముల శ్రీ ప్రస్థానం విలేకరి డి చెన్నయ్య రాయలసీమ విలేకరి కే రాజేష్ బాబు ప్రజా పోరాటం విలేకరి పిచిందన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాణ్యం గడివేముల మండలాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మద్దయ్య యాదవ్, నాగేంద్ర లు ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా ఇంటి స్థలాలు పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వంలో ఎన్నికలకు ముందు జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జాబితాను తయారు చేశారని ఎన్నికల కోడ్ తో నిలిచిపోయిందన్నారు నూతన ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలు పక్క గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులో నూతన ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు జర్నలిస్టులో తమ సమస్యల సాధన కోసం హక్కుల సాధన కోసం ఐకమత్యంతో పోరాటం చేయాలన్నారు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ నాయకులు వెంకటసుబ్బయ్య, ఎల్లా సుబ్బయ్య, జర్నలిస్టు యూనియన్ నాయకులు విలేకరులు పాల్గొన్నారు.

పాణ్యం మండల కమిటీ అధ్యక్షులుగా అధ్యక్షుడిగా %ఖాఖ% శ్రీనివాసులు ( ఆంధ్రజ్యోతి )

ఉపాధ్యక్షులు గా అప్సర్ బాషా ( సూర్య )

ప్రధాన కార్యదర్శి గా

ఇప్ప సుధాకర్( పాయింట్ అవుట్ న్యూస్ )

సహాయ కార్యదర్శి గా రాజు

( సిటీ కేబుల్ ),

ట్రెజరర్ గా రవి ( వార్త ) ఎన్నికయ్యారు.

గడివేముల మండల కమిటీ అధ్యక్షులుగా మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులుగా అంజన్ నాయక్, కార్యదర్శిగా లివి కుమార్ ,సహాయ కార్యదర్శిగా శ్రీధర్ యాదవ్, ట్రెజరర్ గా ఎస్ రాముడులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రానున్న స్థానిక ఎన్నకల్లో గెలిపే లక్ష్యంగా ముందుకు సాగండి

**మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడొద్దు. నేనున్నా.సబితా ఇంద్రారెడ్డి**

**కేసీఆర్ మార్గదర్శనంలో పార్టీ ఉన్నతికి కృషి చేద్దాం.**

**తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీయే శ్రీరామ రక్ష.**

**కొంతమంది నాయకులు పార్టీ మారిన అశేష కార్యకర్తల బలం మనకు ఉంది.**



అక్షర విజేత మహేశ్వరం

చేవెళ్ల ఎమ్మెల్యే పార్టీ మారడంతో మా పెద్ద దిక్కు మీరే అంటూ ఆ నియోజకవర్గ పరిధిలోని మొయినబాద్ మండలం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి నినదించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు.

చేవెళ్ల బీఆర్ఎస్ శ్రేణులకు అండగా ఉంటా... పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా.సబితా ఇంద్రారెడ్డి

చేవెళ్ల ఎమ్మెల్యే పార్టీ మారడంతో నియోజకవర్గ పరిధిలోని మొయినబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర నేత కొంపల్లి అనంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారిని ఆదివారం కలిశారు.ఈ సందర్భంగా వారంతా మాకు పెద్ద దిక్కు సబితమ్మ అంటూ నినదించారు.నియోజకవర్గములో పార్టీ బలంగా ఉందని,గత ఎన్నికల్లో అన్ని శక్తుల పోరాడి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామని,నేడు ఎమ్మెల్యే పార్టీ మారటంతో ఇక నుండి మీరే మాకు అండగా ఉండాలని వారు సబితమ్మను కోరారు.ఈ సందర్భంగా సబితమ్మ స్పందిస్తూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు అండగా ఉన్న వారే నిజమైన నేతలని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలో పార్టీ కోసం గతం కన్నా ఎక్కువగా పనిచేయాలని పిలుపునిచ్చారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు

# మా భూమిలో మీకేం పని.....??

**రెవెన్యూ అధికారులను ప్రశ్నించిన గుండెపూడి గ్రామస్తులు**

**వెంటనే డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయాలి**





అక్షర విజేత మరిపెడ:-

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామ శివారులో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ పరిధిలోని బంచరాయి 430 సర్వే నెంబర్ లో ఉన్నటువంటి భూమిలో రెవెన్యూ అధికారులు వచ్చి మరిపెడ మున్సిపాలిటీ కి సంబంధించిన డంపింగ్ యార్డ్ కొరకు పనులు మొదలుపెట్టడం జరిగింది విషయం తెలుసుకున్న గుండెపుడి గ్రామస్తులు ఘటన ప్రదేశానికి చేరుకొని పనులు వెంటనే నిలిపివేయాలని రెవిన్యూ అధికారులను డిమాండ్ చేశారు మరిపెడ మున్సిపాలిటీకి సంబంధించిన భూములు చాలా ఉన్నాయి మీరు ఏదైనా కట్టాలి అనుకుంటే వాటి పరిధిలో కట్టండి అంతేకానీ మా గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిలో కడితే ఇక్కడి ప్రజలు చూస్తూ ఊరుకోరు అవసరమైతే ధర్నా చేయడానికి అయినా సిద్ధం అని గ్రామ ప్రజలు నాయకులు అంత ఆగ్రహం వ్యక్తం చేశారు వ్యర్థ పదార్థాలు అన్ని తీసుకువచ్చి ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల ఉన్న రైతులంతా కాలుష్యం రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి ఇంకా వేరే ఇతర రైతులకి ప్రజలకి ఉపయోగపడే ఏదైనా సరే ఇక్కడ కట్టుకోవడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు అని అన్నారు కానీ రెవెన్యూ అధికారులు మాత్రం ఇక్కడ డంపింగ్ యార్డ్ కట్టడం లేదు బొందలు పూడ్చడానికే వచ్చాం అని మాట మార్చి సాకులు చెబుతున్నారు అంటూ ప్రజలంతా ఆగ్రహంతో ప్రశ్నించడంతో పనులు నిలిపివేసి అక్కడినుండి వెళ్ళిపోయారు అనంతరం గ్రామస్తులు అంత కలిసి మరిపెడ లో ఉన్న రెవెన్యూ ఆఫీస్ కి వెళ్లి మా భూమిలో ఎలాంటి డంపింగ్ యార్డ్ కట్టడానికి మేము ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోము అంటూ రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది దానికి రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు సానుకూలంగా స్పందించారు. ఊరు ఒకరి పేరు ఒకరిది లాగా వ్యవహరిస్తున్న అధికారులు. భూమి మాది పేరు మీది ఇది ఎక్కడి న్యాయం మా భూములు మీరు కట్టి మా ఊరు పేరు రాయరు ఈగ మా భూమి హద్దులు ఏమి కట్టిన ఊరుకునేది మా భూములు మా గ్రామానికి సంబంధించినవి కట్టాలి లేదంటే ఊరుకునేది లేదు అని గ్రామ ప్రజలు మండిపడ్డారు పెద్ద ఎత్తున ధర్మాలు చేస్తాం ఊరు ఊరే కదిలి ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి చేస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యువత ప్రజలు పాల్గొనడం జరిగింది

# ఆసిఫాబాద్ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్లో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. అధికారిక కార్యక్రమాల్లో స్వపక్షం విపక్షం అనే తేడా లేకుండా చూస్తామన్నారు. నిధుల కేటాయింపు సైతం అదేవిధంగా ఉంటుందన్నారు.

రానున్న రోజుల్లో మంచి నీరు, ఆరోగ్య సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను ప్రజలకు ఉపయోగపడే విధంగా ఖర్చు చేస్తామన్నారు.






## క్రికెట్ అభిమానుల విజయోత్సవ ర్యాలీ



అక్షర విజేత
మరిపెడ:–
భారత క్రికెట్ జట్టు టీ ట్వంటీ ప్రపంచ కప్ సాధించడంతో మరిపెడ యువకులు భారీగా సంబురాలు జరుపుకున్నారు.ఐసీసీ ట్రోఫీని సాధించాలనే పదమూడు సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతూ భారత పురుషుల జట్టు శనివారం రాత్రి ఉత్కంఠ భరితంగా సాగిన ట్వంటీ ట్వంటీ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ లో దక్షిణ ఆఫ్రికా జట్టుపై గెలవడంతో ఆదివారం మరిపెడ పట్టణంలో క్రికెట్ అభిమానుల,యువకులు బైకు ర్యాలీ నిర్వహించారు.మువ్వన్నెల జెండాలు చేబూని,జై భారత్ నినాదాలతో హోరెత్తిస్తూ పట్టణ వీధుల్లో భారీ ర్యాలీగా సాగారు. తమ అభిమాన క్రికెటర్లకు జేజేలు పలుకుతూ, బాణాసంచా కాల్చి,ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని సంబురాలు చేసుకున్నారు. క్రికెట్ లెజెండ్స్ విరాట్ కోహ్లీ,రోహిత్ శర్మ ల అద్భుత ఆటతీరుతో భారత జట్టు అద్భుత విజయం సాధించిందని,ఈ విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమైనదని అభిమానులు పేర్కొన్నారు.ఈ ర్యాలీలో ఉడుగుల రాజు,ఉప్పల సతీష్,రేఖ రమేష్, ఏడేల్లి శివ, పొదిల్ల శ్రీకాంత్,గంధసిరి వేణు,గుండగాని స్టాలిన్,పట్ల వంశీ, భరత్ ,సంపత్,నవీన్,గంధం వీరన్న,సందీప్,మహేష్,శేఖర్,తరుణ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నేడు రైతు భరోసా పై సర్వసభ్య సమావేశం



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నేడు రైతు భరోసా పై సర్వసభ్య సమావేశం నిర్వహించారు. డిసిటిఓ కరుణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ భాదే చంద్రం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రైతులు హాజరయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా అమలుపై రైతులు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.10 ఎకరాల లోపు వ్యవసాయం ఉన్న రైతులు, వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా కల్పించాలని, ఇన్కమ్ టాక్స్ తో సంబంధం లేకుండా చిన్న సన్నకారు రైతులకు సకాలంలో రైతు భరోసా అందించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితోపాటు పలువురు అధికారులు రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన సిర్పూర్ ఎమ్మెల్యే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
దహెగాం మండల కేంద్రంలో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కూడా వైద్య సేవలు విరివిగా అందించాలని, ప్రతి పీహెచ్సి లో నార్మల్ డెలివరీలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎఈఎంహెచ్ఓ డా. సీతారాం, వైద్యాధికారి డా. అశ్విని, డా. క్రాంతి, సిబ్బంది, తదితరులున్నారు.



## పింఛన్ల పంపిణీలో పాల్గొనండి-తోట సీతారామలక్ష్మి.



అక్షరవిజేత,భీమవరం:
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గంలోని ఎన్డీఏ కూటమి బిజెపి టిడిపి జనసేనపార్టీల నాయకులు పాల్గొనాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి పిలుపునిచ్చారు. భీమవరం నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకుల సమావేశంలో తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎన్నికల ముందు ప్రకటించిన సామాజిక పెన్షన్లు 3000 నుండి 4000 రూపాయలకు పెంపు మరియు ఏప్రిల్ మే జూన్ నెలలకు సంబంధించి ఒక వెయ్యి రూపాయలను కలిపి మొత్తం 7 వేల రూపాయలను రేపు పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే రేపటి నుండి ఎన్డీఏ ప్రభుత్వం పంపిణీ చేస్తున్నారని తెలిపారు.భీమవరం పట్టణంలో 11,384 మంది లబ్ధిదారులకు 7,88,37,500 రూ ప్రభుత్వ సిబ్బందితో పంపిణీ చేసే కార్యక్రమాన్ని భీమవరం పట్టణం 26 వార్డు నుండి రేపు ఉదయం 6 గంటలకు భీమవరం నియోజకవర్గ శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ప్రారంభించనున్నారని పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో వీరవాసరం భీమవరం మండలాలు భీమవరం పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ రేపు వెంకన్న కౌరు పృథ్వీశంకర్ ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేస్తాం

### రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

### వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

### పంట రుణమాఫీతో రైతు పక్షపాతిగా రేవంత్ రెడ్డి

### పీసీసీ కార్యదర్శి బండారు శ్రీకాంత్ రావు



అక్షర విజేత గజ్వేల్ :
రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని పిసిసి కార్యదర్శి బండారు శ్రీకాంత్ రావు పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని జాలిగామలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూ 2 లక్షల పంట రుణమాఫీతో సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతల పక్షపాతిగా నిలుస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తుండగా, జీర్ణించుకోలేని ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపిలు విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఏమీ చేయలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను చూసి ఆయా పార్టీలకు చెందిన నేతలు పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత ముక్కిడి రాములు నూతన గృహ ప్రవేశాని కి హాజరైన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

### రాములు దంపతులకు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
ఆదివారం నాడు హత్నూర మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత ముక్కిడి రాములు గృహ ప్రవేశానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఆమె ఎంతో సంతోషంతో ఇల్లంతా కలియ తిరిగి ఆనందం వ్యక్తం చేశారు. ముందుగ రాములు దంపతులకు ఎమ్మెల్యే కి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం రాములు దంపతుల కి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. గృహ ప్రవేశానికి రాజకీయాలకు అతీతంగా హాజరయిన నర్సాపూర్ నియోజకవర్గ స్థాయి నాయకులకు రాములు శాలువాలతో సన్మానించారు. నాయకులు కూడా రాములు కుటుంభానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కలఖానాపూర్ ఎంపిటిసి మీనంపల్లి కిషన్ రావు, సాదుల్లా నగర్ మాజి సర్పంచ్ భాస్కర్, సునితమ్మ స్వచ్ఛంద సేవ సంస్థ జిల్లా అధ్యక్షుడు జివి.శంకర్ రావు, మాజి సర్పంచ్ రమేష్ నాయక్, స్థానిక మాజి సర్పంచ్ అంబటి సుధాకర్, అంబటి భాస్కర్ లతో పాటు పెద్ద ఎత్తున వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హత్నూర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ వరిగుంతం కృష్ణ, నీరుడి అనిల్, గుమ్మడిదల రాజు మాచునూరి సతీష్, దుర్గారాజ్ లతొ పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డుమెంబెర్లు పార్టీలకు అతీతంగా పాల్గొన్న కార్యకర్తలు, బంధు మిత్రులు పాల్గొని గృహప్రవేశ వేడుకలను విజయవంతం చేశారు.

## మీర్పేట్ నూతన సీఐ నాగరాజుని సన్మానించిన గుడ్ల శ్రీనివాస్



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం రాచకొండ కమిషనరేట్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీఐ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాగరాజు సార్,ని కలసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన, గుడ్ల శ్రీనివాస్ మహారాజ్,బడం గ్ పేట్ దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 02 భూ బాధితులు న్యాయం జరిగేటట్టు చూడాలని సీఐ నాగరాజును కోరిన గుడ్ల శ్రీనివాస్ మహరాజ్ , ఈ కార్యక్రమంలో కర్రె రమేష్, గుడ్ల మహేందర్, రొద్ద యాదయ్య, కర్రె ఉమాకాంత్, తదితరులు పాల్గొన్నారు

## గౌరారం యువత కు చదువుల తల్లి కణకరించింది



అక్షర విజేత పిట్లం.
యువతా చదువులో ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకొని సరస్వతి అమ్మవారి ఆశీస్సులతో చాలా కసి పట్టుదలతో చదువుతూ వారు ఏది అవ్వాలనుకుంటున్నారు అది లక్ష్యంగా పెట్టుకొని ఖచ్చితంగా ఆ ఉద్యోగాన్ని సంపాదించుకుంటున్న తరుణం వివరాల్లోకి వెళితే కామరెడ్డి జిల్లా మండలంలోని గౌరారం గ్రామంలో గత 50 సంవత్సరాల నుండి ప్రభుత్వ లేదు కానీ ఇప్పుడు యువత 10 సంవత్సరాల నుండి యువతి యువకులు చదువులో ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకుని చదువుతూ అన్ని పోలీస్ హెల్త్ టీచింగ్ తదితర డిపార్ట్మెంటులో ఉద్యోగాల్లో చేరుతూ గౌరారం గ్రామం పేరు నిలబెడుతున్న యువతకు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలందరూ వారికి మెచ్చుకొని శభాష్ అంటూ వారిని అందరికీ ఘనంగా సన్మానించి ఇంకా పైపై స్థాయికి ఎదిగి గ్రామం పేరు మీ ఇంటి పేరు తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని గ్రామ ప్రజలు వారిని ఆశీర్వదించారు.

## పుట్టినరోజు సందర్భంగా అంజన్న ఆశీస్సుల కోసం మాజీ ఎమ్మెల్యే రవి శంకర్



అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని జన్మదిన సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు అర్చకులు వేద పండితులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన ఏఆర్ కానిస్టేబుల్ వేముల భాస్కర్





అక్షర విజేత సిద్దిపేట
ఆదివారం రోజు తన పుట్టినరోజు కార్యక్రమంలో వేముల భాస్కర్, ఏఆర్ కానిస్టేబుల్ సిద్దిపేట బాలసదనంలో ఉన్న అనాథ పిల్లలకు టెన్త్ క్లాస్ మరియు ఇంటర్మీడియట్ బుక్స్ నోట్ బుక్స్ ఉచితంగా అందజేసి మానవత్వాన్ని చాటారు. మరియు ఆదివారం రోజు తనే సొంతంగా వడ్డించి వారితో కలిసి భోజనాలు చేశారు. బాలసదనములో ఉన్న అనాథ పిల్లలు ఆనందం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలసదనం నిర్వాహకులు కానిస్టేబుల్ భాస్కర్ ను అభినందించారు.

## వేద స్కూల్లో బ్లూ కలర్ దినోత్సవ వేడుకలు



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట స్థానిక వేదా స్కూల్ లో 29 -6- 2024 అనగా శనివారము బ్లూ కలర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన విన్యాసములు ముద్దు ముద్దు మాటలతో వారు చెప్పిన మాటలు అందర్నీ అలరించాయి. విద్యార్థినే విద్యార్థులందరూ కూడా బ్లూ కలర్ దుస్తులు ధరించి ఆకర్షణయంగా కనిపించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప విద్యార్థుల ఉద్దేశించి తెలుపుతూ నీలము అనేది విశాలమైన దృక్పథానికి పునాది , సహృదయతకు ,దయకు ,స్నేహానికి ,ఐకమత్యానికి చిహ్నం అని తెలియజేశారు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి చిన్నారుల నిర్దేశించి చిన్నతనం నుండే స్నేహభావము అనేది జీవితంలో మంచి పునాదిని కలిగిస్తుందని మంచి స్నేహము అనేది తన స్నేహితునికి కష్టసుఖాల్లో వారికి అండగా ఉంటారు .అవసరమైతే ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధపడతారు ఇటువంటి కార్యక్రమాలు చిన్నారుల యొక్క సృజనాత్మక శక్తిని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తైయిషా ,పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్ ,ఇంచార్జి టీనా ,కోఆర్డినేటర్ జోసెఫ్ ,వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ ను పట్టుకున్న పోలీసులు



అక్షర విజేత,మహదేవపూర్:
మహాదేవపూర్ మండలం కేంద్రం గుండా అక్రమంగా తలిస్తున్న నాలుగు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన కథనం ప్రకారం భూపాలపల్లికి చెందిన పొన్న శ్రీనివాస్ పొన్న రాజేష్ అనే వ్యక్తులు ఓమ్ని వాహనంలో అక్రమంగా బియ్యాన్ని తలరిస్తున్నారని సమాచారం మేరకు మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించి పిడిఫ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.నిందితులపై 6 ఎ ఏ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

## ఖమ్మం లో ఆధునాతన హాస్పిటల్ ప్రారంభం






అక్షర విజేత ఖమ్మం టౌన్ :
ఖమ్మం :స్థానిక నెహ్రూ నగర్ లో సంబాద్రి నూతన హాస్పిటల్ ను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారితో కలసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.నగర మేయర్ పూనకొల్లు నీరజ తదితర ముఖ్య నాయకులు మరియు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన ధర్మ సమాజ పార్టీ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో డి.ఎస్.పిమండల నాయకుడు, దోమకొండ రాజేశ్వర్ కి 15 రోజుల క్రితం గుండెపోటు రావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న డి.ఎస్.పి మోర్తాడ్ మండల నాయకులు, బాల్కొండ నియోజకవర్గం లోని వివిధ మండలలా డి.ఎస్.పి అధ్యక్షులు తిమ్మాపూర్ గ్రామానికి చెందిన దోమకొండ రాజేశ్వర్ గుండెపోటు రావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సమాజ్ పార్టీ తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కమ్మర్ పల్లి కైలాస్, వేల్పూర్ మహేష్, మోర్తాడ్ ఉమేష్, ఇందూర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ను కలిసిన

### -బొచ్చు జ్యోతి యాదగిరి,పెద్దబోయిన దేవేంద్ర....



అక్షర విజేత వర్ధన్నపేట
వర్ధన్నపేట:తెలంగాణ స్టేట్ కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) చైర్మన్ మార్నేని రవీందర్ రావు ని అయినవోలు మండల కేంద్రంలోని వారి స్వగృహంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ బొచ్చు జ్యోతి -యాదగిరి దంపతులు, ఐనవోలు దేవస్థాన మాజీ డైరెక్టర్ పెద్దబోయిన దేవేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## మెదక్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

### ముఖ్యమంత్రికి మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి బహిరంగలేఖ



అక్షరవిజేత, పాపన్నపేట
మెదక్- మంబోజి పల్లి నిజాం చెక్కర కర్మాగారాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. మెదక్ ప్రాంత రైతులకు అతి ముఖ్యంగా అవసరమయ్యే నిజాం చెక్కర కర్మాగారము 14 మండలాల రైతులకు ఆపన్న హస్తముగా అలారారిందన్నారు. నిజాం షుగర్స్ ఈ సంవత్సరం ఆగస్టు నెల నుండి పనులు ప్రారంభించినట్లయితే, కనీసం 6 నెలల్లో పూర్తవుతాయని, వచ్చే సంవత్సరం నవంబర్ కల్లా సీజన్ ప్రారంభమవుతుందన్నారు. గతంలో మెదక్ చక్కెర కర్మాగారం సీజన్ లో నాలుగు లక్షల టన్నుల చెరుకును గానుగ ఆడించిన చరిత్ర ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుని నిజాం షుగర్ ఫ్యాక్టరీని తక్షణమే పునరుద్ధరించాలని శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం....

### -మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి....



అక్షర విజేత వర్ధన్నపేట
వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామానికి చెందిన గ్యారడి ముస్లిం సయ్యద్ కాసిం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ చైర్మన్,మాజీ గ్రామ సర్పంచ్ గుజ్జ సంపత్ రెడ్డి మృతుని భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సోఫీ, గ్రామా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బైరి కుమారస్వామి,గ్యారడి ముస్లిం కుల పెద్దలు సయ్యద్ యాకూబ్, సయ్యద్ గుంశ ,మాజీ వార్డ్ నెంబర్ షేక్ చాంద్బి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు గా మల్లేశం గౌడ్ ఎన్నిక



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు గా మల్లేశం గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులు గా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నా వంతు సేవ చేస్తానని, సేవకు ప్రతి రూపం లయన్స్ క్లబ్ అని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన కార్యక్రమాలను కొనసాగిస్తూ,నిరుపేదలకు అండగా ఉంటామని,విద్యార్థులకు,క్రీడాకారులకు బాసటగా నిలుస్తూ,హెల్త్ క్యాంపులు,అల్పాహార పంపిణీ,అన్నదాన, కార్యక్రమాలతో పాటు పాఠశాలలో,కాలేజీ లలో విద్యార్థులకు అవగాహన సదస్సులు,మొక్కలు నాటే కార్యక్రమాలు ఇంకా మరెన్నో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.